www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 03 బుధవారం, సెప్టెంబర్ 24, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad







## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల
# ప్రదానోత్సవం

**దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న మోహన్‌లాల్**

**ఉత్తమ నటులుగా షారుఖ్ ఖాన్, విక్రాంత్ మస్సే, ఉత్తమ నటిగా**

**రాణి ముఖర్జీలకు అవార్డుల ప్రదానం**



2లో

## ఆదివాసీలు ఈ దేశానికి
# మూలవాసులు



**కేంద్రం నిధులు కేటాయించాలి**

**ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు**

**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క సారలమ్మ**

**ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం : మేడారం పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి**

**అభివృద్ధి పనులపై సమీక్ష**

**ములుగు,సెప్టెంబర్ 23:** మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్రం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు ఈ దేశానికి మూల వాసులని , సమ్మక్క సారలమ్మ జాతర పోరాటానికి, పౌరుషానికి ప్రతీకలని చెప్పారు. మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనకాడబోమ న్నారు. ఆలయాన్ని రాతి కట్టడాలతో నిర్మిస్తా మనీ, మహా జాతర నాటికి

మిగతా2లో...

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు
# రాష్ట్రం తాకట్టు

- **లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు**
- **మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**



**ఖమ్మం,సెప్టెంబర్23:** రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ–సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న

మిగతా2లో...



# మేమంతా గిరిజనేతరులమే...

**మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు**

**మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన**

**స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

మిగతా2లో...

## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను
# ఆశ్రయిస్తాం

**కృష్ణా,గోదావరి జలాల వాటాలో రాజీపడం**

**ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు– వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టిఎంసిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తాము ఏకీభవించడం లేదని,

మిగతా2లో...

# పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

**హైకోర్టులో సవాల్ చేసిన ఐఎఎస్ స్మితా సబర్వాల్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర

మిగతా2లో...



## తిరుమల బ్రహ్మోత్సవాలకు
# శ్రీకారం

**శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం**

**తిరుమల, సెప్టెంబర్ 23:** తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్త్రంగా అంకురార్పణ చేపట్టారు.

మిగతా2లో...

# ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు



2లో

# కెటిఆర్‌కు అరుదైన గౌరవం

**తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:**తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ

మిగతా2లో...

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

(మొదటి పేజీ తరువాయి)

పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షే మం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో మధ్యాహ్నం 12.27 గంటలకు హెలికాప్టర్లో సీఎంతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్.. పుష్ప గుచ్చాలిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో సీఎం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అక్కడ నుంచి గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు సీఎం చేరుకున్నారు. వనదేవతలను దర్శించుకుని, 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ, పున:నిర్మాణం చేయనున్న పనులను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్, విస్తరణ డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి



పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఆలయ ఆవరణలోని చెట్లను సంరక్షించుకుంటూనే విస్తరణ ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు.అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహా జాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపట్టాలని, ప్రకృతికి దగ్గరగా ఆలయం ఉండేలా చూడాలని సూచించారు. జంపన్న వాగులో నీటి నిల్వలు ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధులు "గ్రీన్ ఛానల్"లో విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాము లైన వారి జన్మ ధన్యమవు తుందని, భక్తితో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని సీఎం తెలిపారు. సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో తాను ఈ గద్ద నుంచే పాదయాత్ర ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు.మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాకు వేల కోట్లు కేటాయిస్తున్నప్పుడు మేడారం జాతరకు ఎందుకు కేటాయించరని, దీనిపై కిషన్‌రెడ్డి ప్రధానిని ఒప్పించి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడారం మహా జాతరకు మళ్లీ వస్తానని.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతరను పునరుద్ధరించడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, బాలునాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఈవో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

**● కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు**



హైదరాబాద్, సెప్టెంబర్ 23:నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమీషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమీషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమీషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమీషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమీషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

**● విచారణకు స్వీకరించిన సిజె ధర్మాసనం**




హైదరాబాద్, సెప్టెంబర్ 23: తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని

## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు

/హైదరాబాద్, సెప్టెంబర్ 23:అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డును సౌమ్య అందుకున్నారు. ఆమె ఆటలో చూపిస్తున్న ప్రతిభను సిఎం ప్రశంసించారు. మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డిని క్రీడాకారిణి సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ

## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్ర ˘మం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అవార్డుల విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు, మలయాళం సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందజేశారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అలాగే ఉత్తమ నటుడి అవార్డును షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12th ఫెయిల్), ఉత్తమ నటి అవార్డును రాణి ముఖర్జీలకు (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ "దాదా ఫాల్కే పురస్కారాన్ని నేను అందుకుంటానని నేను కలలో కూడా ఊహించలేదు. ఇదంతా మ్యాజిక్‌లా అనిపిస్తోంది. ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది. ఈ పురస్కారం నా ఒక్కడికే కాదు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందుతుంది"అని అన్నారు.ఈ వేడుకలో టాలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా 'భగవంత్ కేసరి' ఎంపిక కాగా దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి పురస్కారాలు స్వీకరించారు. సాయి రాజేష్ (ఉత్తమ స్క్రీన్ ప్లే - బేబీ సినిమా), పివిఎన్ రోహిత్ (ఉత్తమ నేపథ్య గాయకుడు - బేబీ సినిమా), ప్రశాంత్ వర్మ (బెస్ట్ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్ - హనుమాన్ సినిమా), హర్షవర్ధన్ రామేశ్వర్ (ఉత్తమ నేపథ్య సంగీతం - యానిమల్ మూవీ), సుకృతి వేణి(ఉత్తమ బాల నటి - గాంధీ తాత చెట్టు) అవార్డులు అందుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన బలగం సినిమాలోని 'ఊరు పల్లెటూరు' అనే పాటకు ఉత్త మ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ జాతీయ అవార్డు అందుకున్నారు. హనుమాన్ సినిమాకు గాను బెస్ట్ యాక్షన్ విభాగంలో స్టంట్ కొరియోగ్రాఫర్లు నందు, పృథ్వీ జాతీయ పురస్కారాలు స్వీకరించారు. వివిధ విభాగాలలో విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను అందజేశారు.

## మేమంతా గిరిజనేతరులమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారు ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలోని పలు ప్రాంతాలను విద్యుద్దీపాల అలంకరణలతో కళ్లుమిరిమిట్లు-గొలిపేలా తీర్చిదిద్దారు. పూల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలను నేరుగా తిలకించేందుకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు.

## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్ర మంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించి నందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వా మ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి

# మేడారం ప్రాంత జేఏసీ కన్వీనర్ సిద్దబోయిన సురేందర్ అక్రమ అరెస్ట్ విడుదల



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(పీపుల్స్ న్యూస్):**మేడారం ప్రాంతం సమస్యలు పరిష్కారం చేయాలి అని సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడానికి ప్రయత్నం చేసిన మేడారం ప్రాంతం జేఏసీ కన్వీనర్ సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్ ని పోలీస్ లు అక్రమంగా అరెస్ట్ చేసి సీఎం వెళ్లిన తర్వాత సొంత పూచికత్తు మీద వదిలిపెట్టారు. అనంతరం మేడారం ప్రాంతం జేఏసీ కన్వీనర్ సిద్దబోయిన సురేందర్ మాట్లాడుతూ మేడారం ప్రాంతం రైతు లకు రెండో పంట నష్ట పరిహారం ఇవ్వాలి అని, మేడారం లో బ్యాంకు ఏర్పాటు చేయాలి అని, కాలేజీ ఏర్పాటు చేయాలి అని, జాతర ఆదాయం 50 శాతం పూజారులకే ఇవ్వాలి అని, మేడారం లో 50 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి అని, మేడారం ట్రస్ట్ బోర్డు స్థానికులతోనే ఏర్పాటు చేయాలి అని, మేడారం జాతర అభివృద్ధి కి 500 కోట్ల రూపాయలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు

# అనుమతులు లేకుండా ఆసుపత్రులు నడపొద్దు: డీఎంహెచ్ఓ



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి కాటారంనందు మంగళవారం డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కాటారంలోని సాయి హాస్పిటల్, శ్రీ బాలాజీ హాస్పిటల్, అరవింద ప్రధమ చికిత్స కేంద్రం, లలిత క్లినిక్ లను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎక్కడైన అనుమతులు లేకుండా ఆసుపత్రులు నడపొద్దని, ఆర్ఎంపీ వైద్యం పేరిట ఆసుపత్రులను కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి సాయి హాస్పిటల్, శ్రీ బాలాజీ హాస్పిటల్ లకు నోటీసులు జారీ చేశామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్టర్ చేయించుకోవాలని లేని పక్షంలో కేసు నమోదు చేస్తామన్నారు. ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ఎంపీ వైద్యులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దన్నారు. అన్ని రకములైనటువంటి డాక్యుమెంట్లు కలిగి ఉండాలని, లింగ నిర్ధారణ పరీక్షలు ఎక్కడైన చేసినట్లు సమాచారం తెలిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. అనుమతి లేకుండా అబార్షన్లు చేయరాదని తెలియజేశారు. తప్పకుండా అన్ని ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, క్వాలిఫైడ్ డాక్టర్లు మాత్రమే వైద్యం అందించాలన్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుని ఆసుపత్రిని సీజ్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెఓ డాక్టర్ శ్రీదేవి, ఏంఓ కాటారం డాక్టర్ మౌనిక, పిఓ డాక్టర్ సందీప్, డెమో శ్రీదేవి, డిడిఎం మధు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)** :దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అమ్మవారిని వేడుకున్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని సాంబశివ ఆలయంలో కొలువైన దుర్గామాత అమ్మవారిని ఆయన దర్శించుకు న్నారు. అనంతరం ఆయన అమ్మవారికి పూజలు చేసి, మొక్కులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడారు. అమ్మవారి కృపాకటాక్షములతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో కలకాలం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, నాయకులు గుడిమల్ల రమేష్, దేవునూరి కుమారస్వామి, బండారి రామస్వామి, చెక్క సురేష్, అరికాంతపు అన్నారెడ్డి, శనిగరపు శ్రీను తదితరులున్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలు , హాస్టల్ డైలీవేజ్ ఔట్ సోర్సింగ్ చేయొద్దు

**గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కు వినతిపత్రం అందజేత.**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పీపుల్స్ న్యూస్):** ఏటూరు నాగారం గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ వర్కర్ల నిరవధిక సమ్మె 12వ రోజు చేరింది.మేడారం సిఎం పర్యటన సందర్భంగా మేడారం వచ్చిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సవ్యసాచి ఘోష్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లను అవుట్ సోర్సింగ్ వర్కర్లుగా ప్రభుత్వం ఫైల్ సిద్ధం చేసిందని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఔట్సోర్సింగ్ ను అంగీకరించే ప్రసక్తే లేదని అన్నారు. ఔట్సోర్సింగ్ చేయడం వలన కార్మికులకు కేవలం 15,600 మాత్రమే వేతనం లభిస్తుందని కాంట్రాక్టర్ కమిషన్ జిఎస్టి లతో కలిపి మొత్తం 21 వేల రూపాయలు ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కు చెల్లిస్తుందని అన్నారు. ఔట్ సోర్సింగ్ చేసే బదులు నల్లగొండ జిల్లాలో లో 20 మంది వర్కర్లకు టైమ్ స్కేల్ ప్రకారం 19000 వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. టైం స్కేల్ చేయడం వలన వర్కర్లకు 19 వేతనం లభిస్తుంది. ఔట్ సోర్సింగ్ వలన ప్రభుత్వం మీద అదనంగా పడే రెండు వేల రూపాయలు భారం తగ్గుతుందని అన్నారు. కావున మంత్రులు అధికారులు ఆలోచించి టైం స్కేల్ చేయడం మంచిదని అన్నారు. లేదంటే పాత పద్ధతి కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని. జీతంతో కూడిన వారాంతపు సెలవులు ఇవ్వాలని. రెండు జతల బట్టలు యూనిఫామ్. గుర్తింపు కార్డులు. వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్రం ప్రభుత్వం వెంటనే స్పందించి వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ నాయకులు ఎం నాగలక్ష్మి జి విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి ,కమల , జయలక్ష్మి, నాగమణి, సరోజన , లలిత , రాజు, సారబాబు,శాంతమ్మ, రాజమ్మ లతోపాటు సుమారు 140 మంది పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల కు ఎన్నికలముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి

**గీతన్న బంధు అమలు చేయండి.**
**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23( పీపుల్స్ న్యూస్):**ములుగు: 50 సంవత్సరాలు నిండిన ప్రతి కల్లుగీత కార్మికునికి ఎటువంటి చరిత్ర లేకుండా వృత్తి పెన్షన్ తక్షణమే ఇవ్వాలని ప్రతిజ్ఞ కార్మికునికి టు వీలర్ బైక్ ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం కార్యాలయంలో తాటి రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథి హాజరైతు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 20 నెలలు దాటిన అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే పెండింగ్ లో ఉన్న ఎక్సిబిసియాల సంబంధించిన 13 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 560 జీవో ప్రకారం జీవో ప్రకారం ప్రతి సొసైటీకి పది ఎకరాల భూమి ఇవ్వాలని పెరిగిన ఎక్స్గ్రేషియా జీవో తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి గారు తక్షణమే చర్చించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయకపోతే పోరాటాలను వదులు దుర్గం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెవేని రవి గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు చిక్కా అశోక్ గౌడ్ కన్నయ్య గూడెం మండల ఉపాధ్యక్షులు తాటి లక్ష్యాలు గౌడ్ గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

**ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.**
**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు.**
**సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది.**
**రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**
















**ములుగు జిల్లా ప్రతినిధి (తాడ్వాయి మేడారం ) సెప్టెంబర్ 22 ( పీపుల్స్ న్యూస్):**ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గార్లకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి, ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, డా. కడియం కావ్య,ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.హెలిపాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సీఎం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి, శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మేడారంలో గిరిజన సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రులు, సీనియర్ అదికారులు, పూజారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు.ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సీఎం తెలుసుకు న్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించానాని, ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందనీ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశాం అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములయిన వారి జన్మ ధన్యమవుతుందనీ తెలిపారు.ఇలాంటి అవకాశం ఈ జన్మకు దక్కిన వరం లాంటిది....ఆదాయం ఆశించి కాదు భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలన్నారు.జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగు నీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైనచోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని, రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు గ్రీన్ చానల్ లోవిడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు విచ్చేయు భక్తుల కు మరింత సౌకర్య వంతంగా ప్రభుత్వ పక్షాన కల్పించాలనే ధ్యేయంతో, గిరిజనుల సంస్కృతి,సాంప్రదాయాలను పరిగణన లోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెలు ప్రాంగణ మరియు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి తెలిపారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాల ను పరిగణనలోకి తీసుకునే,వారిని భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను సందర్శిస్తున్నాన ని, ఫిబ్రవరి 6, 2023 న ఈ గడ్డమీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టా నని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం అని వివరించారు సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చాం అన్నారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం అన్నారు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు.మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.మేడారంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలు మరియు ప్రాంగణ పునరుద్ధరణ పనుల డిజైన్లను విడుదల చేశారు.కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని అన్నారు.తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ప్రాంగణం కూడా ఒక గొప్ప దేవాలయమని, ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరిక మీద తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హొదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించడం కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.గద్దెల పునరుద్ధరణ లో భాగంగా భక్తుల విశ్వాసం నమ్మకం ఆదివాసీల ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా , జాతర ప్రాశస్త్యం అనేక శతాబ్దాలు గుర్తిండి పోయేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. వనదేవతల ప్రాంగణాన్ని పూర్తిగా గ్రానైట్ రాయి తో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ చరిత్ర 13వ శతాబ్దంలో మొదలైందని మరో వెయ్యి సంవత్సరాలు జాతర వైభోగం, ఆదివాసి సాంప్రదాయాలు , గుర్తుండేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. గతంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను అధికారికంగా నిర్వహించే అవకాశం ఇవ్వాలని కోరుకోవడం జరిగిందని అదే మాదిరిగా నా కోరికను తీరుస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగి జాతరను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరమే మేడారం ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని స్వయంగా ముఖ్య మంత్రితో చర్చించడం జరిగిందని అదే మాదిరిగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని వెంటనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ ఆసీసుల ద్వారా సకల జనులు బాగుంటారని అన్నారు.ప్రజా పాలన రావాలని ముఖ్యమంత్రి మేడారం ప్రాంతం నుంచి పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని తల్లుల ఆశీర్వాదంతోనే ప్రజా పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని అదే విధంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి కి తల్లుల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.వెయ్యేళ్ళ పాటు పటిష్టమైన రీతిలో ఉండేలా నిర్మాణం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.గద్దెల విస్తరణ విషయంలో అనేక అపోహలు ఉన్న నేపథ్యంలో నిర్మాణం ఏ విధంగా జరగాలని, ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం అనేది చాలా సంతోషంగా ఉందని తల్లుల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలని అన్నారు.అనంతరం మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాలకు ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, శాసన సభ్యులుడా. తెల్లం వెంకట రావు, బాలు నాయక్, కడియం శ్రీహరి, డా. మురళి నాయక్,రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, తెలంగాణ అటవి అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఏటూరు నాగారం ఎపీస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఓ వీరస్వామి, జిల్లా అధికారులు, పూజారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఎస్సీ సెల్ అనుబంధ కమిటీలో వైస్ చైర్మన్ గా డాక్టర్ మడికొండ శ్రీను..




**రేగొండ, ప్రతినిధి సెప్టెంబర్ 23(పీపుల్స్ న్యూస్):** రాష్ట్ర టిపిసిసి ఎస్సీ సెల్ అనుబంధ సంస్థ వైస్ చైర్మన్ గా పరకాల పట్టణానికి చెందిన సీనియర్ యువ నాయకులు సీనియర్ యువ నాయకులు డాక్టర్ మడికొండ శ్రీను నియామకం అయ్యారు. హైదరాబాదులో జరిగిన టిపిసిసి ఎస్సి సెల్ సమావేశంలో పరకాల పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ లో వివిధ హోదాలో చురుకుగా పనిచేయడంతో డాక్టర్ మడికొండ శ్రీనును నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఎస్సీ సెల్ సమావేశంలో డాక్టర్. మడికొండ శ్రీను పాల్గొనగా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ కమిటీలో వైస్ చైర్మన్ గా ఎంపిక చేశారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మడికొండ శ్రీను వైస్ ఛైర్మెన్ గా నియామకం ఆర్డర్ కాపీని వారి చేతుల మీదుగా తీసుకున్నానన్నారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టి పి సి సి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తాను మొదటి నుంచి పార్టీలో చురుకుగా వ్యవహరిస్తూ విద్యార్థి దశలో ఎన్ ఎస్ యుఐ లో అనుబంధ సంఘాలతో వారి సూచన మేరకు కార్యక్రమాలు చేపట్టే వారినని,ఈ సందర్భంగా నా నియామకం కావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, టి పి సిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య లకు కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తానని తన పదవికి న్యాయం చేస్తానని డాక్టర్. మడికొండ శ్రీను తెలిపారు.

# మేడారం లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

**స్వాగతం పలికిన మంత్రి సీతక్క తనయుడు సూర్య**



**ములుగు జిల్లా (మేడారం) ప్రతినిధి సెప్టెంబర్ 23 పీపుల్స్ న్యూస్ :** ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో గల మేడారం సమ్మక్క సారమ్మ లను మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ స్టేట్ లీడర్ సూర్య సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కతో పాటు వివిధ శాఖల మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి సమ్మక్క సారల మన దర్శించుకొని గిరిజన సంప్రదాయ పద్ధతిలో ముక్కులు చెల్లించారు. తల్లుల సన్నిధిలో కాసేపు తీరిన సీఎం రేవంత్ రెడ్డి అనంతరం వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సభలు సమావేశాలు నిర్వహించడంతోపాటు పూజాలతో ప్రత్యేక సమావేశమై మేడారం అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# జీతాల కోసం నిరసన

**నాలుగు నెలల జీతాలు రాక సామాజిక వైద్యశాల ముందు నిరసన తెలియజేసిన కార్మికులు**

**ఏటూరు నాగారం తెలంగాణ మెడికల్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్**

**రాష్ట్ర స్టేట్ ఆర్గనైజేషన్ మాదరి నర్సింగరావు ఆధ్వర్యంలో**




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)** :ఏటూరు నాగారం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ పారిశుధ్యం కార్మికులు కలసి ఆసుపత్రి ముందు 4 నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాదిరి నరసింహా రావు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన ప్రభుత్వ అధికారులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే జీతాలు జారీ చేయని యెడల ఈనెల 16న పెద్ద ఎత్తున కార్మికులచే రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదులో నిర్వహించిన ధర్నాకు అధికారులు స్పందించి అదే రోజు ఉన్నత అధికారులు కేవలం రెండు, మూడు రోజుల్లోనే పెండింగ్ జీతాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి వారం రోజులు అయిన విడుదల చేయలేదు కావున ప్రభుత్వం అధికారులకు తెలియాల నే నిరసన కార్యక్రమాలు చేయడమైనది. రెండు రోజుల్లో ఇవ్వకుంటే భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఉద్యమం తీవ్ర స్థాయిలో చేస్తామని డిమాండ్ చేశారు. ఏటూరు నాగారం సామాజిక వైద్యశాల కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది బూర సునీల్ కుమార్ సుధాకర్ కృష్ణ మురళి పాల్గొన్నారు.

# శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23, (పీపుల్స్ న్యూస్ ) :** శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు వెంకన్న డాన్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# లంబాడి తండాలు, గిరిజన గూడేల అభివృద్ధికి కృషి చేస్తా

**రూ.700 కోట్లతో రోడ్లు, మౌలిక సదుపాయాలు..**
**గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**
**దూదేకులపల్లి, గొల్లబుద్ధారం గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**








**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పీపుల్స్ న్యూస్):**రాష్ట్రంలో ఉన్న లంబాడి తండాలు, గిరిజన గూడేల అభివృద్ధికి కృషి చేస్తానని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రూ.700 కోట్ల నిధులను కేటాయించినట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈరోజు మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మండలం దూదేకులపల్లి, గొల్లబుద్ధారం గ్రామాల్లో బీటీ రోడ్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివిధ శాఖల అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గొల్లబుద్ధారం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని గిరిజన గూడేలు, లంబాడి తండాల్లో ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, కరెంటు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగా రూ.700 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.అందుకు రోజుకు 18 గంటలు పని చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. మంత్రి హోదాలో భూపాలపల్లి నియోజకవర్గంలో శంకుస్థాపన కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు, లంబాడ, గిరిజన కుటుంబ సభ్యులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గానికి మరిన్ని నిధులిచ్చి, అభివృద్ధికి సహకరించాలి..భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గానికి మరిన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు వచ్చిన మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. ఈ మేరకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాన్ని సభా వేదికపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, తండాలు, గూడేలు, పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను మరింతగా అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు.

# ఎమ్మెల్యే గండ్ర ఆదేశంతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు





**రేగొండ ప్రతినిధి ,సెప్టెంబర్23(పీపుల్స్ న్యూస్):**బతుకమ్మ దసరా పండగ వేల గ్రామాల్లోని అంతర్గత రోడ్ల పై ఏర్పడిన గుంతలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా శ్రీకారం చుట్టారు. గోరి కొత్తపల్లి మండలం దామరంచపల్లెలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తు పనులకు గ్రామ కమిటీ అధ్యక్షులు మొట్టే కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి పనులను ప్రారంభించారు.దామరంచ పల్లె గ్రామంలో రోడ్డు చిన్న చిన్న గుంతలు పడి ఉండడంతో పండుగ దృష్ట్యా బతుకమ్మ ఉత్సవాలకు, దసరా పండగ గ్రామాల్లోని రోడ్లను ఎమ్మెల్యే గండ్ర ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మొట్ట కిరణ్ నాయకత్వంలో గ్రామపంచాయతీ నిధులతో పెద్దమ్మ టెంపుల్ నుండి డబ్బాల వరకు మరియు మసీద్ నుండి బతకమ్మ మోరి వరకు తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తులను గ్రామ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చేపట్టడం జరిగిందాన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గ భవాని, గ్రామ అధ్యక్షులు మొట్టే కిరణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఫిజికల్ డైరెక్టర్ కాడపాక తిరుపతి, గ్రామ ఉపాధ్యక్షులు కాడపాక రవి, బొట్ల ప్రతాప్, మాజీ ఎంపిటిసి బొట్ల కవిత రవి సామ్రాట్, పిఎసిఎస్ డైరెక్టర్ బొట్ల మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు బొట్ల ప్రభాకర్,ధోనికెల సమ్మయ్య,ఆలేటి అయిలయ్య, బొట్ల సారయ్య, మొట్టే మొగిలి, మాజీ ఉపాధ్యక్షుడు జూపాక మల్లి, కాంగ్రెస్ నాయకులు , జూపాక కుమార్, కోలేపాక శీను, గంగారబోయిన ఐలయ్య, రాజు, కాడపాక స్వామి, కొయ్యడ రాజు, చంటి, ఎండి అసలం,కాడపాక రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేద కుటుంబాలకు అండ..

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**చిట్యాల ప్రతినిధి సెప్టెంబర్ 23 (పీపుల్స్ న్యూస్ ):**సీఎం సహాయ నిధి.. పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు (మంగళవారం)భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల టేకుమట్ల మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 80 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.25,70,000/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు.చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. .. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు, ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద, నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరామర్శ..ఈరోజు టేకుమట్ల మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన సాధ ఓదెలు(డిష్ ఆపరేటర్) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిట్యాల ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే

**సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్**




**వనపర్తి , సెప్టెంబర్ 23, (పీపుల్స్ న్యూస్ ) :** రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. మంగళవారం జిల్లాలో యూరియా కొరతకు నిరసనగా వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతుకు యూరియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో రమేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం అధ్యక్షతన జరిగిన సభ లో ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు దేశాన్ని ఏలటం రైతుల దురదృష్టకరమని విమర్శించారు. తెలంగాణ అడిగిన యూరియా ఇచ్చి ఉంటే రైతులకుఇన్ని కష్టాలు వచ్చేవి కావన్నారు. వరి పంటకు రెండో విడత యూరియా వేసే సమయం దాటి పోతోందన్నారు. సకాలంలో వేయకపోతే దిగుబడి తగ్గుతుందన్నారు.. రైతులు ఉచితంగా యూరియా ఇమ్మనటం లేదనిడబ్బులు పట్టుకొని క్యూలో ఉదయం నుంచి రాత్రి వరకు నిలబడ్డా ఇవ్వకపోవడం కేంద్రపాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. సుమారు 45 రోజుల నుంచి పిఎసిఎస్ లు, ప్రైవేట్ డీలర్ల వద్ద బస్తా యూరియా కోసం క్యూ లైన్ లో పనులు వదులుకొని తిండి తిప్పలు లేకుండా పంపిణీ కేంద్రాల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. కేంద్రం తెలంగాణ జిల్లాలో గణపురం గోపాల్పేట అమరచింత ఆత్మకూరు పానగల్లు అన్నిచోట్ల రైతులు రోడ్ ఎక్కుతున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. టోకెన్లు ఇచ్చిన 15 రోజులకు కూడా యూరియా ఇవ్వటం లేదన్నారు. ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని చెప్పడం తప్ప యూరియా పూర్తిస్థాయిలో రైతులకు అందించింది లేదన్నారు. యూరియా కొరత తీర్చకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జే. చంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఎన్ఎఫ్ఐడబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, వంశీ, జ్యోతి, సుప్రియ, బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణంపై అసెంబ్లీలో చర్చ



**అమరావతి, సెప్టెంబర్ 23:** ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో ఇళ్ల నిర్మాణంపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. సొంత స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ఏమైందో చెప్పాలని ఎమ్మెల్యే బత్తుల అన్నారు. సెంటు భూమి కోసం కేటాయించిన స్థలాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేయాలని మంత్రికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించారు. ఎమ్మెల్యేల ప్రశ్నలకు మంత్రి పార్థసారథి సమాధానం ఇచ్చారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారుఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా బిల్లులు ఆపివేసిందన్నారు. రూ.900 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని తెలిపారు. ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి యూనిట్ ధర పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. వైసీపీ కేటాయించిన ఇళ్లను ఆపకుండా నిర్మాణం పూర్తికి తోడ్పాటు ఇస్తున్నామని సభలో తెలియజేశారు మంత్రి. జగనన్న కాలనీల ఇళ్ల కోసం భూముల సేకరణ విషయంలో అక్రమాలు జరిగాయని మంత్రి పార్థసారథి ఆరోపించారు.

# క్యాచ్ హిమ్ పోలీసులకు కీలక ఆదేశాలు



**అమరావతి:** పోలీస్ కస్టడీ నుంచి మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ తప్పించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులకు నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముద్దాయి ఆచూకీ కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. రిమాండ్ ముద్దా యి తప్పించుకోవడానికి కారణం అయిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసినట్లు పేర్కొ న్నారు.బత్తుల ప్రభాకర్‌ను పట్టుకోవడానికి ఏ.ఆర్.ఏ.డి.సి.పి. కుంబా కోటేశ్వర రావు నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రాజశేఖర బాబు తెలిపారు. ముద్దాయి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు చుట్టుపక్కల జిల్లాలు అయిన కృష్ణా, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో ముద్దాయిని పట్టుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. విజయవాడ కోర్టు నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తుండగా దుద్దుకూరు దగ్గర బత్తుల ప్రభాకర్ పరారయ్యాడు. దుద్దుకూరు దాబా దగ్గర భోజనం కోసం ఆగిన సమయంలో పోలీసుల కళ్లు కప్పి ప్రభాకర్ తప్పించుకున్నాడు.

# దేవీ నవరాత్రులు డ్రెస్ కోడ్‌తో కూటమి మహిళా నేతలు



**అమరావతి, సెప్టెంబర్ 23:** అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీ కి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. నేటి ఉదయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి. కాగా.. ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఆవరణలో గ్రూప్ ఫోటో, విజువల్ తీయించుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుపై సభలో చర్చ ఆమోదం




**అమరావతి, సెప్టెంబర్ 23:** ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. మంగళవారం సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లున సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు ప్రవేశపెట్టగా దీనిపై ఎమ్మెల్యేలు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాబట్టే రాష్ట్ర మంతటా ఎస్సీలు ఆనందంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. కర్ణాటక నుంచి గ్రూప్ ఆఫ్ టీమ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేశారని చెప్పారు. వర్గీకరణ దేశ వ్యాప్తంగా మొదటి సారి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు పరిచిన ఘనత చంద్రబాబు ది అని ఎమ్మెల్యే కొనియాడారు.మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తరవాత డీఎస్సీలో ఎస్సీలోని అన్ని కులాలకు ఉద్యోగాలు రావటం సంతోకరమని హర్షం వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ వర్గీకరణ అసంభవమని అన్నారని మడకశిర ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఆ ఘనత సీఎందే: పత్తిపాడు ఎమ్మెల్యే36 లక్షల ఐసీఎల్ నిర్మించి మాన్యువల్ స్కావేంజర్ అన్న దానికి అర్థం లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ది అని పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు కొనియాడారు. 12 కులాలు గ్రూప్ 1, 18 కులాలు గ్రూప్2, 26 కులాలు గ్రూప్ 3లో చేర్చి 200 పాయింట్‌లతో ఇంటర్నల్ రోస్టర్ సిస్టమ్ ఏర్పాటు చేసినా రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు. 17 వేల ఉద్యోగాల మొదటి సారిగా ఇంటల్లర్నల్ రిజర్వేషన్ రోస్టర్ సిస్టాన్ని అమలు పరిచి దళితులలో ఓ విశ్వాసాన్ని నింపిన చరిత్ర నారా లోకేష్ ది అని చెప్పుకొచ్చారు. చర్చ తర్వాత ఎస్సీ వర్గీకరణ బిల్లును సభ ఆమోదం తెలిపింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సవరణ బిల్లును మంత్రి నాదెండ్ల మనోహర్ సభలో ప్రవేశపెట్టగా.. బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# అక్రమ సంపాదనలో వాటాలు...!

### ఉన్నతాధికారులకు సైతం వాటా.?

### అక్రమ నిర్వహణాలపై చర్యలు ఎక్కడ.



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER

To,

Smt. KAMALUR AFSA
W/o SHABBER SAHEB
HOUSE NO. 1-184, FATHENAGAR,
SANATHNAGAR, HYDERABAD

| | |
|---|---|
| Application No / Permit No | 310703/GHMC/13189/2023 |
| Permit No. | 310703/7348/GHMC/2023 |
| Date | 19-07-2023 |

Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 199.0 Sq.Meters (238.0 Sq.Yds)situated at Plot No: 128, Street/Road: GAJULARAMARAM, Locality: GAJULARAMARAM, Survey No: 241, 242, 243, 245 & 246, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

Ref:
1. Your Application dated: 19-07-2023
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Smt KAMALUR AFSA | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 241, 242, 243, 245 & 246 | Plot No | 128 |
| 2 | Unapproved Layout | N/A | | |
| 3 | Street/Road | GAJULARAMARAM | Locality | GAJULARAMARAM |
| 4 | Village Name | Gajularamaram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |
| 6 | Mandal Name | Quthbullapur | | |
| 7 | Zone Name | Kukatpally Zone | | |




**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)** గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడానికి కారణం వారికి కూడా కింది స్థాయి అధికారులు వసూలు చేస్తున్న లంచాలలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. సర్కిల్ పరిధిలో ఏ ప్రాంతాల్లోకి వెళ్ళిన ప్రజల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. ఒక్కో అక్రమ నిర్మాణం దగ్గర లక్షల్లో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా గాజుల రామారం బాట షో రూమ్ పక్కన ప్లాట్ నెంబర్ 128 లో అనుమతులకు మించి అక్రమ నిర్మాణం జరుగుతున్నప్పటికీ అధికారులు గుడ్లప్పగించి చూస్తున్నారు తప్ప, వాటిపై చర్యలు తీసుకో లేదంటే ఏదో ఒక మతల ఉంటుందని ప్రజలు ఒక స్పష్టతకు వస్తున్నారు.

**పై అధికారులకు ముడుపులు.**

గాజుల రామారం సర్కిల్ 26 పరిధిలోని అనేక అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలవడం పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులకు పెద్ద పండుగగా మారుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతూ ఉంటే... అన్ని లక్షలు లంచాలు వచ్చే అవకాశం ఉండడంతో... అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం వారికి ఇష్టం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతినెల అక్రమంగా వసూలు చేసిన డబ్బును కొంత పై అధికారులకు కూడా పంపిస్తున్నామంటూ సర్కిల్ 26 అధికారులు వారి స్నేహితుల వద్ద పేర్కొంటున్నారు. ఒకవేళ కింది స్థాయి అధికారుల నుండి పై స్థాయి అధికారులకు అక్రమ సంపాదనలో వాటా ఉంటే ఇక అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగే అవకాశం ఉందని ప్రజలు వారి సందేహాన్ని వెల్లబుచ్చుతున్నారు.

**అధికారులలో కొరబడిన చిత్తశుద్ధి.!**

ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు అంటే.. వారిపై ప్రజలకు ఒక నమ్మకం , విశ్వాసం ఉండేది. కానీ ప్రస్తుతం ప్రజలలో అలాంటి భావన తగ్గిపోయింది. కొంతమంది అవినీతి అధికారులు అక్రమ సంపాదనకు పాల్పడి, వారి స్వార్థం కోసం ప్రభుత్వ విధులలో పనిచేయడం పరిపాటిగా మారిపోయింది. తక్కువ సమయంలో ఎక్కువ ఎలా సంపాదించాలన్న దానిపై దృష్టి పెడుతూ అందినంత దోచుకుంటున్నట్లు సమాచారం ఉంది. 128 ప్లాట్ నెంబర్ దగ్గర కూడా అధికారులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది.





# నగరానికి ఉప రాష్ట్రపతి ఉన్నతాధికారులతో ఎంపీ సమీక్ష



**విజయవాడ, సెప్టెంబర్ 23:** దసరా నవరాత్రుల వేళ.. బెజవాడ వేదికగా ప్రారంభమైన విజయవాడ ఉత్సవ్‌కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని స్థానిక ఎంపీ కేశినేని చిన్ని వెల్లడించారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్.. బుధవారం ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో మంగళవారం విజయవాడలో ఉన్నతాధికారులతో ఎంపీ కేశినేని చిన్ని సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని విలేకర్లతో మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా సీపీ రాధాకృష్ణన్ విజయవాడలో పర్యటించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సైతం అధిక సంఖ్యలో పాల్గొనున్నారని చెప్పారు. అంటే మంగళవారం ఈ ఉత్సవ్‌కు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారని పేర్కొన్నారు.అయితే ఈ విజయవాడ ఉత్సవ్‌కు రోజుకొక ప్రముఖులు హాజరవుతారని వివరించారు. అందులో భాగంగా సెప్టెంబర్ 28వ తేదీన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆ మరునాడు అంటే సెప్టెంబర్ 29వ తేదీన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు హాజరువుతారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వైభవాన్ని తెలిపే విధంగా డ్రోన్ షో ఉంటుందని వివరించారు. కూటమి నేతలు అందరూ కలిసి ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.దసరా వేళ.. ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారి నవరాత్రులు సోమవారం ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో బెజవాడ వేదికగా విజయవాడ ఉత్సవ్‌ను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా ప్రారంభించింది. అందు కోసం రోజుకొక ప్రముఖులు ఈ ఉత్సవాలకు హాజరుకానున్నారు. ఆ క్రమంలో భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్.. బుధవారం ఈ ఉత్సవ్‌లో పాల్గొనున్నారు.ఉప రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ఎంపీ కేశినేని చిన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. అలాగే ఈ విజయవాడ ఉత్సవ్‌ను దేశవ్యాప్తంగా చర్చించుకునే విధంగా ప్రభుత్వం భారీ ఎత్తున నిర్వహిస్తోంది. మరోవైపు.. ఈ ఉత్సవాలకు హాజరుకావాలంటూ భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను ఇటీవల ఢిల్లీలో కలిసి ఎంపీ కేశినేని చిన్ని ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

# శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం



**అమరావతి, సెప్టెంబర్ 23:** మహిళలను గౌరవించడమే తమకు నేర్పారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. నిండు సభలో తన తల్లిని అవమానించినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా? అంటూ ఏపీ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం ఏపీ శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంతకుముందు వరుదు కళ్యాణిని ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు సరికాదని బొత్స సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలంటూ బొత్స డిమాండ్ చేశారు. అయితే తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదంటూ మంత్రి నారా లోకేష్ క్లారిటీ ఇచ్చారు.తాను మాట్లాడినప్పుడు సభలో బొత్స సత్యనారాయణ లేరని మంత్రి లోకేష్ గుర్తు చేశార. మహిళల గురించి మీరు కూడా మాట్లాడతారా? అంటూ బొత్సపై నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను తిడితే ఆనందపడే వ్యక్తులం తాము కాదంటూ వైసీపీ సభ్యులకు మంత్రి లోకేష్ చురకలంటించారు. ఆ క్రమంలో వైసీపీ సభ్యులకు నారా లోకేష్ సమాధానం ఇస్తూపై విధంగా స్పందించారు. ఒక తల్లి పడే ఆవేదన, బాధ తనకు తెలుసునని చెప్పారు. తల్లిని అవమానిస్తే ఆ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు.తన తల్లిని అవమానించిన వారు ఈ రోజు మహిళల గౌరవం గురించి మాట్లాడుతున్నారంటూ లోకేష్ వ్యంగ్యంగా అన్నారు. ఇప్పటికీ వైసీపీ నేతలు మహిళలను దారుణంగా అవమానిస్తున్నారంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష, అధికార నేతల మధ్య తీవ్ర చర్చ నడిచింది. విశాఖలో ఉర్సా కంపెనీకి ఎకరా భూమి 1 రూపాయికి ఇవ్వడమేంటని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. దీనికి స్పందించిన మంత్రి లోకేష్.. బొత్స వ్యాఖ్యలను ఖండించారు. ఉర్సా కంపెనీకి ఎకరా రూపాయికి ఇస్తానని తాను ఎక్కడా చెప్పలేదన్నారు మంత్రి లోకేష్. జగన్ చెప్పిన మాటలనే బొత్స సత్యనారాయణ ఇక్కడ చెబుతున్నారని విమర్శించారు. రూపాయికి ఇస్తున్నట్లు తాను చెప్పినట్లు నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధం అని శాసనమండలి వేదికగా మంత్రి లోకేష్ సవాల్ విసిరారు. టీసీఎస్, కాగ్నిజెంట్ కంపెనీలకు మాత్రమే ఎకరా రూపాయికి భూమిలిచ్చామని మంత్రి వివరించారు. ఉర్సా కంపెనీకి ఎకరా రూపాయికి ఇవ్వలేదని స్పష్టం చేశారు. మహిళల గురించి మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదన్నారు. తమ మహిళలపై కేసులు పెట్టారని.. అప్పుడు మీరేం చేశారంటూ వైసీపీ నేతలను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు.విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగదంటూ మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు. ప్రైవేటీకరణ జరగదని సభలోనే స్పష్టంగా చెప్పామని వైసీపీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం తరఫున స్పష్టంగా చెప్పినా మీకు అర్థం కావట్లేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 23 నెలల తర్వాత జైలు నుంచి విడుదలైన ఆజంఖాన్



**సీతాపూర్:** సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ ఆజంఖాన్ ఉత్తరప్రదేశ్ సీతాపూర్ జైలు నుంచి మంగళవారంనాడు విడుదలయ్యారు. 23 నెలలు జైలులో గడిపిన అనంతరం బెయిలుపై ఆయన బయటకు వచ్చారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకే ఆయన విడుదల కావాల్సి ఉన్నప్పటికీ లీగల్ ప్రక్రియ కారణంగా జాప్యం తలెత్తింది. కోర్టు విధించిన జరిమానా కట్టకపోవడంతో జాప్యం తలెత్తినట్టు జైలు అధికారులు తెలిపారు.ఆజంఖాన్‌ను రిసీవ్ చేసుకునేందుకు ఆయన కుమార్ అదీబ్ ఆజంఖాన్, పెద్దఎత్తున మద్దతుదారులు ఉదయం 9 గంటలకు జైలు గేట్ల దగ్గరకు చేరుకున్నారు. అయితే వారిని బయటే వేచిచూడాలని పోలీసులు అధికారులు చెప్పారు. ఉదయం పేపర్ వర్క్ సమయంలో రాంపూర్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుకు సంబంధించి ఆయన జరిమానా చెల్లించలేదని అధికారులు గుర్తించారు. ఆ కేసులో రెండు సెక్షన్ల కింద రూ.3,000, రూ.5,000 జరిమానా పడింది. ఉదయం 10 గంటలకు రాంపూర్ కోర్టు తెరిచిన వెంటనే జరిమానా కట్టి, ఆ విషయాన్ని ఫ్యాక్స్ ద్వారా సీతాపూర్ జైలుకు తెలియజేయడంతో ఆజంఖాన్ జైలు బయటకు వచ్చారు. ఖాన్ విడుదలకు ముందు సీతాపూర్ సిటీలో సెక్షన్ 144 విధించారు.అలహాబాద్ హైకోర్టు బెయిలుక్వాలిటీ బార్ భూఆక్రమణ కేసులో ఈనెల 18న అలహాబాద్ హైకోర్టు ఆజంఖాన్‌కు బెయిలు మంజూరు చేసింది. రాంపూర్ దుంగార్‌పూర్ కాలనీలో నివాసులను బలవంతంగా ఖాళీచేయించారనే ఆరోపణకు సంబంధించిన మరో కేసులో కూడా సెప్టెంబర్ 10న ఆయనకు హైకోర్టు బెయిలు ఇచ్చింది. కాగా, రోడ్డు దిగ్బంధం, ప్రజాఆస్తుల విధ్వంసానికి సంబంధి.ంచిన 17 ఏళ్ల క్రితం నాటి కేసులో ఆజంఖాన్‌ను ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు నిర్దోషిగా ఈ ఏడాది మొదట్లో ప్రకటించింది. జస్వంత్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ఎన్నికైన ఆజంఖాన్ బహుజన్ సమాజ్ వాదీ పార్టీలో చేరుతారనే ఊహాగానాలు ఉన్నాయి. అయితే అవన్నీ అబద్ధాలేనని, సమాజ్‌వాదీ పార్టీ పూర్తిగా తనవెంటనే ఉందని ఆయన తెలిపారు.

# చరిత్రలో మొదటిసారి ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న మహిళా పోలీసులు



**ఉత్తర ప్రదేశ్:**చరిత్రలో మొదటి సారి మహిళా పోలీసులు ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నారు. ఓ రౌడీ షీటర్‌ను అరెస్ట్ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నందగ్రామ్ ఉపాసనా పాండే తెలిపిన వివరాల మేరకు.. సోమవారం రాత్రి కొంతమంది మహిళా పోలీసులు లోహియా నగర్‌లో పాట్రోలింగ్ చేస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలో జితేంద్ర కుమార్ అనే హిస్టరీ షీటర్ స్కూటీ మీద వారికి ఎదురుగా వచ్చాడు. స్కూటీ ఆపాలంటూ పోలీసులు అతడికి సిగ్నల్ ఇచ్చారు. అయితే, జితేంద్ర స్కూటీ వెనక్కు తిప్పి పరుగులు పెట్టించాడు. కొద్దిదూరం వెళ్లిన తర్వాత స్కూటీ స్కిడ్ అయింది.అతడు స్కూటీ మీద నుంచి కిందకు జారి పడ్డాడు. పోలీసులు జితేంద్ర దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన అతడు రెచ్చిపోయాడు. పోలీసులపై తన దగ్గర ఉన్న తుపాకితో కాల్పులకు తెగబడ్డాడు. ఈ నేపథ్యంలోనే మహిళా పోలీసులు కూడా ఫైరింగ్ మొదలెట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో జితేంద్ర కాలికి బులెట్ తగిలింది. అతడు నేలపై కుప్పకూలిపోయాడు. చేతిలోని తుపాకి దూరంగా వెళ్లి పడింది. పోలీసులు పరుగున వెళ్లి అతడ్ని అదుపులోకి తీసుకున్నారు.ఏసీపీ ఉపాసన పాండే మాట్లాడుతూ.. 'అతడి పేరు జితేంద్ర. ప్రస్తుతం అతడు విజయ్‌నగర్‌లో ఉంటున్నాడు. జితేంద్ర స్వస్థలం అలీఘర్. విజయ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అతడిపై హిస్టరీ షీట్ ఉంది. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్‌లలో అతడిపై ఎనిమిదికిపైగా కేసులు ఉన్నాయి. దొంగిలించిన స్కూటీపై వెళుతుండగా పోలీసులు అడ్డగించారు. పట్టుకోవడానికి ప్రయత్నించగా కాల్పులు జరిపాడు. ఎన్‌కౌంటర్‌లో పట్టుబడ్డాడు. అతడి వద్దనుంచి స్కూటీ, పిస్టల్, మొబైల్ ఫోన్ ట్యాబ్లెట్ స్వాధీనం చేసుకున్నాము. గాయపడ్డ అతడ్ని ఆస్పత్రికి తరలించాము' అని తెలిపారు.

# మోదీ 'స్వదేశీ' పిలుపు జోహోకు మారిన కేంద్ర మంత్రి




**న్యూ ఢిల్లీ :**భారత ప్రధాని నరేంద్ర మోదీ 'స్వదేశీ'కి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. 'స్వదేశీ'లో భాగంగా భారతీయులందరూ వీలైనంత ఎక్కువగా స్వదేశీ వస్తువులు, సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపుపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. తాను మైక్రోసాఫ్ట్ ప్రత్యామ్నాయం 'జోహో'కు మారుతున్నట్లు ప్రకటించారు. ఇకపై తాను స్వదేశీ ప్లాట్ ఫామ్ అయిన జోహోను మాత్రమే వాడతానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదిక ఓ పోస్టు పెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ ప్రజలందరూ స్వదేశీ వస్తువులు, సేవల్ని వినియోగించాలజోహో గురించి చెప్పాలంటే..శ్రీధర్ వెంబు, టోనీ థామస్‌లు 1996లో జోహో కంపెనీని స్టార్ట్ చేశారు. కంపెనీ హెడ్ క్వార్టర్స్ చెన్నైలో ఉంది. ఇది సాఫ్ట్‌వేర్ ఆజ్ ఏ సర్వీస్ కంపెనీ. ఇది 55 రకాల క్లౌడ్ ఆధారిత బిజినెస్ టూల్స్‌ను అందిస్తుంది. అందులో ఈ మెయిల్, అకౌంటింగ్, హెచ్‌ఆర్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సీఆర్ఎమ్‌తో పాటు చాలా రకాల సేవలు భాగమై ఉన్నాయి. అమెరికాతో సంబంధాలు ఉన్నప్పటికీ జోహో 'మేడ్ ఇన్ ఇండియా' కంపెనీనే. తమిళనాడునుంచే కంపెనీకి సంబంధించిన ప్రధాన కార్యకలాపాలు సాగుతున్నాయి.దాదాపు 150 దేశాల్లో ఈ కంపెనీ కార్యకలాపాలు సాగుతున్నాయి. 100 మిలియన్ల మంది కస్టమర్లు ఉన్నారు. స్టార్టప్‌ల దగ్గరి నుంచి ఫార్చ్యూన్ 500 ఫామ్‌లు కూడా జోహో కస్టమర్లు కావటం విశేషం. మైక్రోసాఫ్ట్ ఆఫీస్ 365, గూగుల్ వర్క్ స్పేస్ అందించే సేవలను కూడా జోహో అందిస్తోంది. జోహో అందిస్తున్న సర్వీసుల్లో జోహో రైటర్, జోహో షీట్, జోహో షో, జోహో నోట్ బుక్, జోహో వర్క్ డ్రైవ్, జోహో మెయిల్, జోహో మీటింగ్, జోహో కాలెండర్ ప్రధానమైనవిగా ఉన్నాయి.

# కాల్పుల విరమణ మధ్యవర్తిత్వంపై ట్రంప్‌కు కౌంటర్ – భారత్ ఎవరినీ సంప్రదించలేదన్న శశి థరూర్



**న్యూ ఢిల్లీ :**భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవ ర్తిత్వం వహించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేప దే చెప్పడాన్ని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తోసిపుచ్చారు. పాక్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదర్చమని భారత్ ఎవరినీ కోరలేదన్నారు. సీజ్‌ఫైర్ కోసం భారత్‌ను ఎవరూ ఒప్పించాల్సిన అవసరం లేదన్నారు. ఎందుకంటే ఆపరేషన్ సిందూర్ చేపట్టిన మొదటి రోజే తాము పాక్?లోని ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యం గా చేసుకున్నామని చెప్పామని వెల్లడించారు. అమెరికా, పాక్ సంబంధాలు, హెచ్ 1బీ వీసాల ఫీజు, ఆపరేషన్ సిందూర్ తదిత ర అంశాల గురించి ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్‌ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు.'పాకిస్థానే కాల్పుల విరమణను కోరింది'"కాల్పుల విరమణ కుదర్చమని భారత్ ఎవర్నీ కోరలేదు. ఎందుకంటే ఆపరేషన్ సిందూర్ చేపట్టిన మొదటి రోజే మేము ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని చెప్పాం. భారత్?పై పాక్ దాడికి దిగితే గట్టిగా ప్రతిస్పందించాం. ఆ తర్వాత భారత డీజీఎంఓకు పాక్ కాల్ చేసి కాల్పుల విరమణను ప్రతిపాదించింది. అప్పుడు సీజ్?ఫైర్?కు భారత్ కూడా అంగీకరించింది. కాల్పుల విరమణ గురించి ఇస్లామాబాద్?ను వాషింగ్టన్ ఒప్పించిదేమో. ట్రంప్ కాల్పుల విరమణ గురించి పదేపదే చెబుతున్నారు. మా అభ్యంతరం ఏమిటంటే వాషింగ్టన్, ఇస్లామాబాద్ మధ్య ఏమి జరిగిందో మాకు తెలియదు. బహుశా ట్రంప్ పాకిస్థాన్ జనరల్స్?ను చాలా తీవ్రంగా మందలించి ఉంటారు." అని శశిథరూర్ వ్యాఖ్యానిం చారు.'అమెరికా మార్గదర్శకత్వంలో ఐఎస్ఐ పుట్టింది'భారత్ నుంచి స్వతంత్రంగా అమెరికా, పాకిస్థాన్ మధ్య సంబంధం ఉందని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. బహుముఖ సహకారంతో ఇస్లామాబాద్, వాషింగ్టన్ మధ్య సంబంధం ముందుకు సాగుతోందన్నారు. ఉగ్రసంస్థ ఐఎస్ఐ అమెరికా మార్గదర్శకత్వం, సహకారంతో ప్రారంభమైందని ఆరోపించారు. భారత్, అమెరికా మధ్య గత 30ఏళ్లుగా స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని గుర్తు చేసుకున్నారు.'పాత చరిత్రను మరచిపోకూడదు. అమెరికాలో శిక్షణ పొందిన చాలా మంది పాకిస్థాన్ సైనిక అధికారులు ఇప్పటికీ ఉన్నారు. అనేక మంది పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులు యూఎస్ లో శిక్షణ పొందారు. అమెరికా, పాక్ సంబంధాలు చాలా కాలంగా ఉన్నాయి. 9/11 దాడి తర్వాత ఒసామా బిన్?లాడెన్ పాకిస్థాన్ గడ్డపై ఉన్నాడని అమెరికా తెలిసిపోయింది. అయినప్పటికీ ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో తాము యూఎస్?కు మిత్రదేశమని పాకిస్థాన్ అమెరికాను ఒప్పించగలిగింది. భారత్ పై దాడి చేసిన ఉగ్రవాదులు, అమెరికాపై దాడులకు పాల్పడలేదు. " అని శశిథరూర్ పేర్కొన్నారు.పాక్, అమెరికా బంధంపై కీలక వ్యాఖ్యలుసోవియట్ యూనియన్ ను అఫ్గాన్ నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాల సమయంలో అమెరికా, పాక్ మధ్య సంబంధం బలపడిందని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ సెంటో (సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్), సీటో (ఆగ్నేయాసియా ట్రీటీ ఆర్గనైజేషన్) రెండింటిలోనూ సభ్యురాలిగా ఉందని, ఇవి అమెరికా స్పాన్సర్ చేసిన సైనిక కూటములని వెల్లడించారు. "పాకిస్థాన్ అమెరికాకు పాత మిత్రదేశమని మనం మర్చిపో యాం. పాక్ సెంటో, సీటో రెండింటిలోనూ సభ్య దేశం. అంతకు ముందు అమెరికా సైనికపరంగా, వ్యూహాత్మకంగా పాకిస్థాన్?కు సాయం చేసేది. సోవియట్ యూనియన్ అఫ్గాన్?లో ప్రవేశం చినప్పుడు ఆ సహకారం మరింత పెరిగింది" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు."అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారు. ఈ టారిఫ్?ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్?లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశం ఉండొచ్చు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. భారత్?పై అదనంగా 25 శాతం సుంకాలు విధించడం అన్యాయం. కొన్ని దేశాలు అమెరికాకు తమ వస్తువులను దిగుమతి చేసి ప్రతిఫలం పొందుతున్నాయని ట్రంప్ భావిస్తున్నారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్?కు కాస్త ఎదురుదెబ్బే. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని ఆశిస్తున్నాను. ౧ శశిథరూర్, కాంగ్రెస్ ఎంపీ'అమెరికాలో లక్షలాది మంది భారతీయులు'భారత్, అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు స్వల్పకాలికంగా దెబ్బతిన్నా, రెండు దేశాల దీర్ఘకాలిక ప్రయోజనాలు చివరికి రెండింటినీ సమాన స్థితికి తీసుకువస్తాయని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ, కృత్రిమ

# కోర్టులు బకాయిలు వసూలు చేసే రికవరీ ఏజెంట్‌లు కాదు : సుప్రీంకోర్టు



**న్యూ ఢిల్లీ :**న్యాయస్థానాలు బకాయిలు వసూలు చేసే రికవరీ ఏజెంట్లు కాదని సుప్రీంకోర్టుతీవ్రంగా స్పందించింది. సివిల్ వివాదాల ను క్రిమినల్ కేసులుగా మార్చే ఈ ధోరణి మంచిది కాదని అసహనం వ్యక్తంచేసింది. ఉత్తరప్రదేశ్ కు చెందిన ఓ కేసును విచారిస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఈ విధంగా స్పందించింది.డబ్బు రికవరీ అనేది సివిల్ వివాదమని, సివిల్ వివాదంలో అరెస్టును ఒక సాధనంగా ఉపయోగించరాదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. డబ్బు తీసుకున్న వ్యక్తి ఆ డబ్బు రికవరీకి వెళ్లిన వ్యక్తిని కిడ్నాప్ చేశాడని యూపీకి చెందిన ఓ కేసులో పోలీసులు అభియోగాలు మోపడంపై కోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. క్రిమినల్ చట్టాలను దుర్వినియోగం చేస్తోన్న సంప్రదాయాన్ని ఈ కేసు ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించింది. న్యాయం చేసే విధానానికి ఈ కేసు తీవ్ర ముప్పు అని సుప్రీం కోర్టు పేర్కొంది. బకాయిల మొత్తాన్ని వసూలు చేయడానికి కోర్టు లేమీ రికవరీ ఏజెంట్లు కావని, న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమతించబోమని కోర్టు స్పష్టంచేసింది. ఎవరినైనా అరెస్టు చేసే ముందు తమ వద్దకు వచ్చిన ఆ కేసు క్రిమినలా..? సివిలా..? అని పోలీసులు సరిగా పరిశీలిన చేయాలని సూచించింది. ఇలాంటి కేసులు పోలీసులను క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తాయని పేర్కొంది.సివిల్ వివాదాల్లో వేధింపుల సాధనంగా క్రిమినల్ చట్టాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు తెలివిగా వ్యవహరించాలని యూపీ ప్రభుత్వ తరఫు న్యాయవాదికి సుప్రీంకోర్టు సూచించింది. పోలీసులు తమవద్దకు వచ్చిన కొన్ని క్లిష్టమైన కేసులు సివిలో.. క్రిమినలో తెలుసుకునేందుకు పదవీ విరమణ పొందిన న్యాయమూర్తులను జిల్లాలకు ఒకరు చొప్పున నోడల్ అధికారులు నియమించవచ్చని సలహా ఇచ్చింది.

# భూపతి ఆడియో, వీడియోలపై మావోయిస్టు కేంద్రకమిటీ ఆగ్రహం



**ఛత్తీస్‌గఢ్:** కాల్పుల విరమణ, శాంతి చర్చలపై భూపతి చేసిన ప్రకటనను మావోయిస్టులు తీవ్రంగా ఖండించారు. భూపతి ఆడియో, వీడియోలపై మావోయిస్టు కేంద్రకమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మల్లోజుల వేణుపై మండిపడింది. వేణుగోపాల్ లొంగిపోయేందుకే ఆరోపణలు చేస్తున్నారని మావోయిస్టు కేంద్రకమిటీ అంది. భూపతి దగ్గర ఉన్న ఆయుధాలు పార్టీకి అప్పజెప్పాలని హెచ్చరించింది. కాగా, మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీ తమ్ముడే భూపతి. ఇటీవల లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యురాలు సుజాతకు భూపతి మరిది అవుతాడు.కేంద్ర కమిటీకి దెబ్బ మీద దెబ్బఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో సోమవారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన కేంద్ర కమిటీ(సీసీ) సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణ రెడ్డి మృతిచెందారు. వీరిద్దరిదీ తెలంగాణలోని కరీంనగర్ జిల్లా. వీరిద్దరిపై 40 లక్షల రూపాయల చొప్పున రివార్డు ఉంది. ఘటనాస్థలం నుంచి ఏకే 47, ఇన్సాస్ రైఫిల్, బీజీఎల్ లాంచర్, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

# మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు షాక్



**న్యూ ఢిల్లీ :**ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌తో సంబంధం ఉన్న కంపెనీల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ చట్టం కింద జప్తు చేసింది. అటాచ్ చేసిన ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.7.44 కోట్లు ఉంటుందని అంచనా. సత్యేంద్ర జైన్, ఆయన సతీమణి పూనమ్ జైన్‌తో పలువురుపై ఢిల్లీలో ప్రభుత్వంలో ఉన్న సమయంలో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని నమోదైన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు దర్యాప్తును ప్రారంభించింది. డిసెంబర్ 3, 2018న సీబీఐ సత్యేంద్ర జైన్, పూనమ్ జైన్, ఇతరులపై చార్జిషీట్ దాఖలు మార్చి 31, 2022న సత్యేందర్ జైన్ యాజమాన్యంలోని, నియంత్రణలో ఉన్న కంపెనీలకు చెందిన రూ.4.81 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది.ఆ తర్వాత జూలై 27, 2022న ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలైంది. కోర్టు 29.07.2022న పీసీని పరిగణనలోకి తీసుకుంది. ఈడీ దర్యాప్తులో నవంబర్ 2016 నోట్ల రద్దు తర్వాత వెంటనే సత్యేంద్ర జైన్, అంకుష్ జైన్, వైభవ్ జైన్, 2016 ఆదాయ వెల్లడి పథకం కింద ముందస్తు పన్నుగా భోగల్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్‌లో రూ.7.44 కోట్ల నగదును డిపాజిట్ చేశారని తేలింది. 2011-2016 మధ్య అందుకున్న మొత్తం రూ.16.53 కోట్ల మొత్తాలు అకిన్చాన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రయాస్ ఇన్ఫోసొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మంగళయాతన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండో మెటల్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినవని వెల్లడైంది.ఆయా సంస్థలు సత్యేంద జైన్ యాజమాన్యం, నియంత్రణలో ఉన్నాయి. ఆదాయపు పన్ను శాఖ, ఢిల్లీ హైకోర్టు అంకుష్ జైన్, వైభవ్ జైన్‌లను సత్యేంద్ర కుమార్ జైన్ బినామీ హోల్డర్లుగా నిర్ధారించింది. ఈ సమాచారాన్ని ఈడీ, పీఎంఎల్‌ఏ, 2002 సెక్షన్ 66(2) కింద సీబీఐతో పంచుకుంది. ఈ సమాచారం ఆధారంగా సీబీఐ కేసును మరింత దర్యాప్తు చేసింది. ఢిల్లీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కాలంలో సత్యేంద్ర జైన్ సంపాదించిన ఆస్తులను వివరిస్తూ అనుబంధ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. సీబీఐ అనుబంధ ఛార్జ్ షీట్ తర్వాత ఈడీ రూ.7.44 కోట్ల విలువైన స్థిరాస్తులను గుర్తించి అటాచ్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు ఈడీ మొత్తం రూ.12.25 కోట్లు అటాచ్ చేసింది. ఈ కేసులో ఈడీ త్వరలోనే అనుబంధ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు చేయనున్నది. ఈ కేసు విచారణ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో జరుగుతోంది.

# బెంగళూరులోనే కాదు ప్రధాని ఇంటిదగ్గరా గుంతలున్నాయ్



**బెంగళూరు :** భారీ వర్షాలు నిర్వహణ లోపాలతో కర్ణాటక రాజధాని బెంగళూరు లో గుంతల మయమైన రోడ్లపై సర్వత్రా చర్చ జరుగుతున్నది. కర్ణాటక సర్కారుపై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. గుంతల సమస్య దేశమంతటా ఉన్నదని, ప్రధాని నరేంద్రమోదీ ఉండే రోడ్డులో కూడా ఉందని అన్నారు.సోమవారం డీకే విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను సోమవారం ఢిల్లీలో పర్యటించానని, ప్రధానమంత్రి నివాసానికి వెళ్లే రహదారిపై కూడా గుంతలు ఉన్నాయని, కేవలం బెంగళూరునే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని మండిపడ్డారు. మీడియా కూడా ఈ సమస్య కేవలం కర్ణాటకలోనే ఉన్నట్లు చూపిస్తోందని విమర్శించారు. బీజేపీ హయాంలో అంత మంచి పాలన ఉంటే రోడ్లు ఇలా ఎందుకు ఉంటాయని ప్రశ్నించారు.బెంగళూరులో రోడ్ల పరిస్థితిపై 'బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ పెట్టిన పోస్టు తీవ్ర చర్చకు దారితీసింది. రహదారులన్నీ గుంతలు, దుమ్ముతో నిండిపోయాయని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్లలో పరిస్థితిలో మార్పేమీ రాలేదని, ఇక్కడి నుంచి తాము వెళ్లిపోదామని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దీనిపై డీకే స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌లను ప్రభుత్వం పట్టించుకోదని బదులిచ్చారు. రోడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.1,100 కోట్లు కేటాయించిందని చెప్పారు.

# చైనాతో జాగ్రత్త భారత్‌ను హెచ్చరించిన టిబెట్ మాజీ ప్రధాని లోబ్సాంగ్ సంగే



**న్యూఢిల్లీ:** ప్రవాసంలో ఉన్న టిబెటన్ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ లోబ్సాంగ్ సంగే సంచలన విషయం వెల్లడించారు. చైనాతో భారత్ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయం భారతీయ రాజకీయనేతలను ప్రభావితం చేసేందుకు చురుకుగా ప్రయత్నిస్తుంటుందని, చివరకు ప్రభుత్వ మార్పుకు సైతం ప్రణాళిక వేస్తుందని అన్నారు. 'ఎలైట్ -ఆప్షన్ అనేది చైనా అనాదిగా అనుసరిస్తున్న వ్యూహం' అని ఎన్డీటీవీకి ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.'దేశంలోని ప్రముఖ నేతలు, మేధావులు, వాణిజ్యవేత్తలు, పాత్రికేయులను, యూట్యూబర్లను కూడా వాళ్లు కొంటారు. ఆ విధంగానే వాళ్లు టిబెట్, జింజియాగ్, మంగోలియాలో చొరబడ్డారు. ఇండియాలోనూ అదే తరహాలో ప్రయత్నాలు సాగిస్తారు' అని లోబ్సాంగ్ సంగే అప్రమత్తం చేశారు. బీజింగ్ రాజకీయ వ్యూహాలకు చిక్కవద్దని భారత్‌ను హెచ్చరించారు. ఢిల్లీలో ఇటీవల జరిగిన చైనా ఎంబసీ నేషలన్ డే సెలబ్రేషన్లలో ఎవరెవరు పాల్గొన్నారో చెక్ చేసుకోవాలని సూచించారు. రాజకీయనేతలు, వాణిజ్యవేత్తలు, ఇతరలు ఫోటోలన్నీ పరిశీలించాలన్నారు. హాజరైన అందర్నీ వాళ్లు కొనుగోలు చేయలేకపోవచ్చని, అయితే ప్రయత్నాలు మాత్రం చేస్తూనే ఉంటారని హెచ్చరించారు.

# భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్దిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధా లు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఏకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం




ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు



## వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే

## కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23:** హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రయాపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులు



## ● గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ ● భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**విజయవాడ,సెప్టెంబర్23:** శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండో రోజున విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి 'రుద్రగాయత్రి', 'లక్ష్మీగాయత్రి', 'విష్ణుగాయత్రి' అని గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తర్వాతే ఆయా దేవతలకు నివేదన చేస్తారు. సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్టానదేవత. ఆ తల్లి అధిష్టాన దేవత సూర్యభగవానుడు. కాబట్టి గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సూర్యుడు అనుగ్రహంతో ఆరోగ్యం లభిస్తుందని నమ్మిక. ప్రాతఃకాలంలో గాయత్రి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రి గాను, సాయంసంధ్యలో సరస్వతి గాను ఆమె భక్తుల పూజలు అందుకుంటుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందనీ, గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి. వరదాభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ దుర్గమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం కలుగుతాయని, పూజించిన వారికి సద్బుద్ధులు కలుగుతాయని,. పాపాలు నశిస్తాయని, అజ్ఞానం తొలగిపోతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది.దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవన వాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకుంటుంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనక దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇస్తుంది.

బుధవారం,
సెప్టెంబర్ 24, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బడంగ్ పేట్ ది మహశ్రీ ఫ్యాషన్ సిల్క్స్ షోరూమ్ ప్రారంభోత్సవం.




**మహేశ్వరం** :నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ ది మహశ్రీ ఫ్యాషన్ సిల్క్స్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, మరియు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందేలా శ్రీరాములు యాదవ్,మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, పెద్దబావి బాబు తదితరులు పాల్గొన్నారు అనంతరం షోరూం నిర్వాహకులు మూర్తి, రోహిత్, పూజిత్ మీడియాతొ మాట్లాడుతు అతి తక్కువ ధరలకు నాణ్యమైన వస్త్రాలు లభిస్తాయని బడంగ్ పేట్ లోని ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# హాలో జర్నలిస్ట్... చలో కందుకూరు

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభను జయ ప్రదం చేద్దాం.**
**టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి నరేష్ పిలుపు**



**షాద్ నగర్** :జర్నలిస్టుల ఐక్యతను,వృత్తి గౌరవాన్ని మరింత బలపరచాలంటే సంఘటితంగా ఉండాల ని టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ కార్యదర్శి నరేష్ అన్నారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని సమావేశాన్ని నిర్వహిం చారు. జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్తు సంక్షేమ పథకాలు, నైతిక విలువల పరిరక్షణలపై చర్చకు వేదికగా నిలుస్తుంది. జర్నలిస్టుల సమస్యలు.. జర్నలిస్టుల భద్రత మరియు హక్కులు,వేతనాల సమర్థత మరియు ఉద్యోగ భద్రత,వృత్తి నైతికత మరియు సమాజంపై బాధ్యతల పరిరక్షణ,తదితర అంశాలను చర్చించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పిలునిస్తున్నారు. హాలో జర్నలిస్టు... చలో కందుకూరు..అంటూ జర్నలిస్టులందరినీ సమూహబద్ధంగా పాల్గొన్నారు. మన ఐక్యతను,శక్తిని చాటుదామని పిలుపునిచ్చారు. మహాసభలో పాల్గొనడం ద్వారా జర్నలిస్టులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవచ్చు. ప్రభుత్వ ప్రతినిధుల ముందు వృత్తి పరిస్థితులను ముందుగా తెలియజేయవచ్చును.జర్నలిస్టుల ఐక్యతే వారి శక్తి,ఈ మహాసభలో పాల్గొని సమస్యలపై ఏకమై మాట్లాడితే, భవిష్యత్తులో వృత్తి మరింత బలపడుతుంది.ఈ సమావేశంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ కార్యదర్శి డివిజన్ నరేష్, టీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు రాకేష్, భైరమోని మహేష్, సాయి నాథ్ రెడ్డి, ఇక్కబల్, కృష్ణ, ఎస్బి బాలు, దిర్శనం శంకర్,వానరసి జగన్, రవి తేజ,మల్లేష్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రెండవ రోజు ఘనంగా శరన్నవరాత్రుల వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ ఎస్ ఐ గోవర్ధన్**






**నాగర్ కర్నూల్ 23/9/25**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ తుల్జా భవాని అమ్మవారి మండపంలో ప్రతి సంవత్సరం జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ సంవత్సరం శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు కార్యక్రమాల్లో భాగంగా నాగర్ కర్నూల్ డిఎస్పీ బుర్రి శ్రీనివాస్ మరియు ఎస్ ఐ గోవర్ధన్ పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ ప్రజలుకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా ఎంతో భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకుంటున్న శ్రీ తుల్జా భవానీ వారియర్స్ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు హాదేకర్ నవీన్ కార్యదర్శి మోల్కరి సంతోష్ కుమార్ మరియు కమిటీ సభ్యులు గోవిందు జి, చంద్ర శేఖర్, సతీష్, నవీన్, రాఘవ, అభిలాష్, భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముఖ్యంగా బతుకమ్మ ఆటలాడుతూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళా కమిటీ సభ్యులు విజయ లక్ష్మి, జ్యోతి బాయ్ సుమలత, సరళ, సంధ్య, అల్లిరాణి, వసంత బై, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్, పెద్ద శంకరంపేట:**పెద్ద శంకరంపేట మండల పరిది,లో పలు గ్రామాలలో దేవి విశరణ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు మంగళ వారం గాయత్రి మాత అలంకరణలో మాత భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు సోమవారంబాల సోమవారంత్రిపుర సుందరి దేవి అవతారంలో నిర్వాహకులు అమ్మవారిని అలంకరించారు దేవి శరణ్ నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా పెద్ద శంకరం పేట మండలం లోని విరోజిపల్లి గ్రామం లో భక్తుల చేత ప్రత్యేక పూజలు అందుకున్న బాలా త్రిపుర సుందరి దేవి అవతారం లోని దుర్గా మాత. ప్రతీ ఏడు మాదిరిగా దసరా నవరాత్రి ఉత్సవాలు విరోజిపల్లి గ్రామం లో భక్తుల అందరి సహకారము తో జై భవానీ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తు న్నారు. ప్రత్యేక పూజలు అలంకరణ , భజనలు కుంకుమార్చనలు భక్తులను అలరించాయి. సమాజం భక్తి భావం తోనే సోదర భావాలు సాధ్యమవుతాయని దేవి పూజ అర్చకులు రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్ ఒక ప్రకటన లో తెలిపినారు...

# ఎస్ఎన్‌డిపి నాలా రెండవ దశ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ, మరియు 5వ డివిజన్‌లలో వినాయక హిల్స్, నవార్ యాదిరెడ్డి కాలనీ, సౌభాగ్యలక్ష్మి కాలనీల్లో పర్యటించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్థానిక సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి వర్షాలు వస్తున్నాయి అంటే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రంగాలను అలర్ట్ చేసేవారు కానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి ఎలాంటి అవగాహన లేకుండా పరిపాలిస్తున్నారని.గతంలో వర్షం వస్తే చాలు కాలనీలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఎస్ఎన్‌డిపి నాలా పనుల మొదటి దశ విజయవంతంగా పూర్తి చేశారు.అయితే, రెండవ దశ పనులు నిధుల నిలిపివేసిన కారణంగా ఇట్టి పనులు నిలిచిపోవడం వల్ల మళ్లీ ప్రజలు ముంపు సమస్యలను ఎదుర్కొంటున్నారు అని పేర్కొన్నారు.ఎటువంటి ఆటంకం లేకుండా రెండవ దశ పనులు త్వరితగతిన ప్రారంభించి, సమయానికి పూర్తి చేస్తేనే ప్రజలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అంతేకాకుండా ఇప్పటికే పూర్తి చేసిన నాలాల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నందున వాటిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే సమస్యలు తలెత్తవు అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ నాగమణి, డి.ఈ.ఏ.ఈ., బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, ముత్యాల కృష్ణ, ఏనుగు రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా త్రిబుల్ ఆర్ కు భూములిచ్చే ప్రసక్తే లేదు

**- పరిగి లో భూములు కోల్పోతున్న రైతుల ఆందోళన**
**- త్రిబుల్ ఆర్ అలైన్ మెంటును మార్చాలని**
**- పరిగి, పూడూర్, తహసిల్దార్ల, కు వినతి పత్రం అందజేసిన - రైతులు**




**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 24 పరిగి :** కాంగ్రెస్ బడా నాయకుల, భూములను కాపాడేందుకు ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చి సన్న, చిన్నకారు రైతుల భూముల్లో నుంచి తీసుకుపోయే ప్రత్నమే రేవంత్ సర్కార్ కుట్ర, పెద్దల భూములు, లే అవుట్లు కాపాడి.. పేదల భూములను కొల్లగొట్టేందుకు అలైన్‌మెంట్‌నే మార్చేశారు. రైతులు ఆరోపిస్తున్నారు.శంషాబాద్ నుంచి పరిగి రేడియల్ రోడ్డు నిర్మాణం చేపట్టవద్దంటూ మంగళ వారం భూములు కోల్పోతున్న రైతులు, పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేసిన అనంతరం పాదయాత్రగా తహసీల్దార్, కార్యాలయం కు చేరుకొని నిరసన చేపట్టిన అనంతరం రైతులు తహసిల్దార్, కి వినతిపత్రం అందజేయడం జరిగింది. తదనంతరం పూడూరు మండల కేంద్రంలోని తహసిల్దార్, కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టర్, కార్యాలయంలో త్రిబుల్ ఆర్, రింగ్ రోడ్డు,ను పాత డిజైన్ మాదిరిగానే కొనసాగించాలని వినతి పత్రం అందజేయ డం జరిగింది. అనంతరం మీడియాతో రైతులు మాట్లాడుతూ.... రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా రూపొందించారాని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తన సొంత ప్రయోజనాల కోసం త్రిబుల్ ఆర్ అలైన్ మెంటును మార్చుకుంటున్నదని రైతులు, విమర్శించారు. ఫోర్త్ సిటీ సమీపంలోని తమ నాయకుల భూముల కోసం అలైన్‌మెంట్ , రీజినల్ రింగ్ రోడ్డు స్వరూపాన్నే మార్చేశారని, దీనివల్ల అనేక మంది రైతులు, సుమారు 360 ఎకరాల భూమిని పూల కోల్పోతూ నష్టపోతున్నారని వారు ఆందోళన వ్యక్తంచేశారు. పంటలు పండే పచ్చని పొలాల్లో రేడియల్ రోడ్డు వేస్తామంటే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేడియల్ రోడ్డు నిర్మాణంతో రంగాపూర్, పెద్ద మాదారం, చిన్న మాదారం, మంచన్‌పల్లి, మరియపురం, పుడుగుర్తి, కంకల్, మిట్టకంకల్ లో నిరుపేద రైతులు తమ భూములను కోల్పోతున్నారని ఆందోళన చెందుతున్నారు. పేదల భూములే లక్ష్యంగా 333 ఫీట్ల వెడల్పుతో శంషాబాద్ నుంచి పరిగి రేడియల్ రోడ్డు వేస్తామంటూ ప్రభుత్వం పేర్కొనడం సరికాదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకొని త్రిబుల్ ఆర్ అలైన్ మెంటును మార్చి పూడూరు మండలం మేడికొండ మీదగా త్రిబుల్ ఆర్ పనులు చేపడితే రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లదని వారు తెలిపారు ఎందుకంటే ఆ గ్రామనికి సంబంధించి ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉంది కాబట్టి అక్కడినుండి త్రిబుల్ ఆర్, ను నిర్మించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... అలైన్ మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పూడూరు పరిగి మండలాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సొంత ఇలాకలో కాంగ్రెస్కు షాక్ - బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 24 పరిగి :** సీఎం రేవంత్ రెడ్డి, సొంత నియోజకవర్గం కొడంగల్, లో కాంగ్రెస్, కు భారీ షాక్ కొత్త పల్లి, మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, భారీగా బీఆర్ఎస్‌లో చేరారు. మంగళవారం కొడంగల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో కొత్త పల్లి, కిషన్ నగర్, కు చెందిన రెబన్ పల్లి ఆంజనేయులు, జంబుల ఆంజనేయులు, గొల్ల గడ్డ సాయిలు, గొర్లోను బాయ్, సి మైపాల్ ,సి కృష్ణ ,దుప్పటి కట్టు తాండ గోరే నాయక్ ,తిమ్మారెడ్డి పల్లెకు చెందిన మహేందర్,మహేష్, లు 16 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ....పార్టీలో కష్టపడే వాళ్లకు గుర్తింపు ఉంటుందని అన్నారు.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలి. సీఎం సొంత నియోజకవర్గంలో ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన సీఎం అధికారంలోకి వచ్చాక కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమీషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రగతిపథంలో దూసుకుపోయిందన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక ఆదాయం క్రమంగా తగ్గుతోందన్నారు. వీటన్నిటిని గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టే ప్రయత్నానికి ఒడిగట్టారని ఆయన తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్కు మిగిలేది గుండు సున్నానే అని ఆయన ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డవారికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదని అన్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. పార్టీని అంటిపెట్టు కుని ఉండి, ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కష్టపడిన వారికి ప్రతిచోట అవమానం జరిగిందని పేర్కొన్నారు. ఆ అవమానాలు భరించలేకనే ఆ పార్టీని వీడినట్లు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల్లో అన్ని సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో మనమే గెలవబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ కొత్త కొత్తపల్లి మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భవన్ కు రెండు కోట్లు మంజూరు



నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట,** నారాయణఖేడ్లో బంజారా భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు మంగళవారం నారాయణఖేడ్ మండలం లోని వెంకటాపూర్ చౌరస్తాలో గల సంత్ శ్రీ తపస్వి డా శ్రీశ్రీశ్రీ రామ్ రావ్ ట్రస్ట్ స్థలంలో భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే గమాట్లాడుతూ ముందుగా భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ భవాని అమ్మవారి దీక్ష స్వాములు అందరికీ ఇంత పెద్ద ఎత్తున భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమం శుభాకాంక్షలు తెలిపారు గత సంవత్సరం లో ఇదే భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నప్పుడు బంజారా భవన్ నిర్మాణం కోసం నాకు వినతి పత్రం అందజేసిన మళ్లీ సంవత్సరం తిరిగేసరికి ఇదే భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమంలో మళ్ళీ ఈ సంవత్సరం పాల్గొని బంజారా భవన్ కొరకు 2 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు తెలంగాణ రాష్ట్ర గిరిజన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మన నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని చాలా తాండాలలో రోడ్లు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రోడ్లు మొత్తం గుంతల మయం కాగా నియోజకవర్గంలోని తాండాలకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరగానే వెంటనే స్పందించి 20 కోట్ల రూపాయల నిధులను పలు తండాల రోడ్ల కొరకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు గతంలో మా నాన్న స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నపుడు సిర్గాపూర్ గ్రామ కేంద్రంలో రామ్ రావ్ మహారాజు వచ్చినప్పుడు ఒకేసారి 16 తాండాలకు విద్యుత్ సరఫరాను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భోగ్ బండర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, నారాయణ జాదవ్,సర్దార్ నాయక్, కిషన్ నాయక్, రాంచందర్ నాయక్ మాజీ ఎంపీటీసీ,మరియు భవాని అమ్మవారిని దీక్ష స్వాములు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ళ్యాణ దుర్గం ఎమ్మెల్యే హామీలనేని సురేంద్రబాబు సొంత ఖర్చులతో వాల్మీకి మహర్షి విగ్రహం



**అనంతపురం :**కళ్యాణదుర్గం పట్టణంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సొంత నిధులతో సుందరంగా నిర్మిస్తున్న వాల్మీకి సర్కిల్ అభివృద్ధిలో భాగంగా మహర్షి వాల్మీకి కాంస్య విగ్రహం కోసం శిల్పకళలో నిష్ణాతులైన శిల్పి ప్రసాద్ చే రూపొందించడం జరుగుతోంది. శిల్పి ప్రసాద్ ఇప్పటికే రాష్ట్రంలో 56 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం, పుట్టపర్తి సత్యసాయి బాబా108 అడుగుల విగ్రహం రూపొందిస్తున్నారు తెల్లని మౌల్డ్ తో రూపొందిస్తున్న మహర్షి వాల్మీకి విగ్రహం శిల్పి ప్రసాదు రూపొందిస్తున్న మహర్షి వాల్మీకి 10 అడుగుల మహర్షి వాల్మీకి కాంస్య విగ్రహానికి ప్రతిరూపం.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తన సొంత నిధులతో కళ్యాణదుర్గం పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మహర్షి వాల్మీకి సర్కిల్ తన మడమతిప్పని మాటకు నిరంతర కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుండటానికి నిదర్శనం.

## కానుగలకుంటచెరువును సందర్శించిన ఏ ఈ బిజెపి మండల అధ్యక్షులు మేడా ముకుంద





**మదనపల్లి:**తంబళ్ళపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట ప్రక్కన వున్న కానుగలకుంట చెరువును బిజెపి బి.కొత్తకోట మండల అధ్యక్షులు మేడా ముకుందా చొరవతో హంద్రీనీవా కాలువ ఏ ఈ సందర్శించి కానుగలకుంట చెరువుకునీళ్ళువచ్చేమార్గాలను పరిశీలించారు.ఉన్నతాధికారులతో చర్చించి సాధ్యమైనంత తొందరలో కానుగలకుంట చెరువును పూర్తి స్థాయిలో నీళ్ళతో నింపుతామని హామీ ఇచ్చారు ఏ ఈ మాటలు విన్న బి. కొత్తకోట ప్రజలు తమకు ఇక ముందు నీటి కష్టాలు వుండవని ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.కానుగలకుంట చెరువు చుట్టుప్రక్కల రైతులు చెరువులో నీళ్ళు వుంటే భూగర్భ జలాలు పెరిగి తమ పంటలకు పుష్కలంగా నీళ్ళు వుంటాయని హర్షం వ్యక్తం చేశారు.సాధ్యమైనంత తొందరలోఏ ఈ మాటలు నిజం అవ్వాలని బి.కొత్తకోట ప్రజలు,కానుగలకుంట చెరువు చుట్టు ప్రక్కల రైతులు భగవంతుడిని వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో నాతో పాటు మేడా ముకుందా రమేష్ రాము మురళి నాగరాజు బి బి కె న్యూస్ రిపోర్టర్ మనోహర్ జనసైనికులు,బిజేపి కార్యకర్తలు కానుగలకుంట చెరువు శ్రేయోభిలాషులు,బి.కొతితకోట నగర ప్రజలు,కానుగలకుంట చుట్టు ప్రక్కల రైతులు పాల్గొన్నారు.

## మారెమ్మ జాతరలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య గారు




**కుందుర్పి సెప్టెంబర్ 23 :** కుందుర్పి మండల పరిధిలోని మంద లపల్లి గ్రామంలో జరిగిన మారెమ్మ జాతరలో మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, గారు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి గారు పాల్గొన్నారుమందల పల్లి గ్రామ వైసీపీ నాయకులు, మఠం భీమప్ప (ఫ్యామిలీ) కుటుంబం ఆహ్వానం మేరకు,,, మారెమ్మ జాతరకు హాజరైయ్యారు. మాజీ ఎంపీ డాక్టర్ తలారి రంగయ్య,గారికి తిప్పేస్వామి గారికి మందల పల్లి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎంపీ తలారి రంగయ్య గారు మారెమ్మ అమ్మవారి దేవాలయం చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో కుందుర్పి మండలం వైస్సార్సీపీ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు ,స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి: స్వస్థనారి- ససత్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**అల్లూరి జిల్లా :** అడ్డతీగల మండలం, తిమ్మాపురం గ్రామంలో ఉన్న ప్రజలందరికీ వైద్యం అందేటట్టు మెగా మెడికల్ క్యాంపు పెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం పంచాయతీకి సంబంధించిన ప్రజలందరూ భారీగా హాజరు కావడం జరిగినది.ఈ కార్యక్ర మానికి, డాక్టర్ శ్రీ ఇస్తేర్ రాణి, సి హెచ్ ఓ మంగ, ఏ ఎన్ ఎం సత్యవతి, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, మరియు ఉప సర్పంచ్ అట్ట శ్రీను,మరియు కూటమి నాయకులు, ఆధ్వర్యంలో ఈ మెగా హెల్త్, స్వస్థనారి–శశక్తు అభియాన్ కార్యక్రమానికి హాజరవడం జరిగినది.

## పరిటాల యువ సైన్యం ఆధ్వర్యంలో యువనేత పరిటాల శ్రీరామ్ జన్మదినవేడుకలు




**అనంతపురం :** బెంగళూరు: కర్ణాటక రాష్ట బెంగళూరు కేంద్రంలో పరిటాల యువ సైన్యం అభిమానుల ఆధ్వర్యం లో యువనేత పరిటాల శ్రీరామ్ జన్మదినం వేడికలను సోమవారం బెంగళూరు పట్టణమునదు ఘనంగా నిర్వహించరు. అభినందనలు సంతోషముగా శుభాకాంక్షలుతో యువ నేతకు పరిటాల శ్రీరామ్ లకు తెలియచేస్తూ కేకను కట్ చేసి పంచుకొన్ని రాబోయే కాలన్నీ మరింత బలముగా పరిటాల యువ సైన్యం గట్టిగ చేయాలి అన్ని తీర్మానం చేసికున్నారు.ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త సాకే నారాయణ మాట్లాడుత్తు, పిడిత ప్రజలకు స్వేచ స్వతంత్ర్యలను ప్రసాది%శీ%చిన ధన్య జీవి పరిటాల రవి జన హృదయాలలో నిత్యం వెలుగే చైతన్య జ్యోతి తెలుగు దేశం నేత పరిటాల రవి ప్రజలు నేత కుమారులు పరిటాల శ్రీరామ్ లు జన్మదిన జరుపుకోవడ%శీ% మనకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో గంగమ్మ పల్లి సురేంద్ర సుబ్బు ఎలకకుట్లఓబ్బలేష్, మురళి ముత్యాలప్ప,జై భీమ్ లక్ష్మణ్, లక్మి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# గృహిణి ఆరోగ్యమే కుటుంబ సౌభాగ్యం

**(24 సెప్టెంబర్ "జాతీయ మహిళ ఆరోగ్యం - ఫిట్‌నెస్ దినోత్సవం" సందర్భంగా)**

కుటుంబ బాధ్యతలు, వ్యక్తిగత ఆశయ సాధనలు, పిల్లల పెంపకం, కెరీర్ బాధ్యతలతో సతమతం అవుతున్న మహిళలకు తమ వ్యక్తిగత ఆరోగ్యం, ఫిట్‌నెస్, శ్రేయస్సు పట్ల ఆలోచించే సమయం చాలా తక్కువగా ఉంటుంది. మహిళల ఆరోగ్యం, శ్రేయస్సుల పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట సెప్టెంబర్ చివరి బుధవారం రోజున, అనగా 24 సెప్టెంబర్ 2025 రోజున "జాతీయ మహిళా ఆరోగ్యం – ఫిట్‌నెస్ దినోత్సవం (నేషనల్ వూమెన్ హెల్త్ అండ్ ఫిట్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. మహిళా ఆరోగ్యం చాలా సంక్లిష్టతతో కూడి పలు సవాళ్ల మధ్య ఊగిసలాడుతూ ఉంటుంది. మహిళలకు కౌమార దశ నుంచి వృద్ధాప్యం వరకు మెనోపాజ్, గర్భం దాల్చడం, పిల్లల్ని కనడం, రుతు స్రావ సమస్యలు, పిఓసిఎస్ సమస్యలు జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయి. దీనికి తోడుగా ప్రతి చిన్న సమస్యను బూతద్దంలో చూస్తూ అనవసర ఆందోళన, నిరాశ, ఒత్తిడులు, పని ఆధార ఒత్తిడులు, సామాజిక కట్టుబాట్లకు లోనవుతూనే ఉంటారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మహిళలకు అనారోగ్యం, శారీరక సమస్యలు, మానసిక ఉద్రేకాలు, భావోద్వేగ సమస్యలను అదుపులో ఉంచుకోవడానికి తగు సమాధానాలను ప్రచారం చేయడం నిరంతరం కొనసాగించాలి.

**మహిళా ఆరోగ్యం - ఫిట్‌నెస్ ప్రయోజనాలు:**

కుటుంబ బాధ్యతలు, పని ప్రదేశ్ ఒత్తిడులు, పిల్లల పెంపకం బాధ్యతలు, వ్యక్తిగత సమస్యల పట్ల సమతుల్యత సాధించడానికి తమ ఆరోగ్యాలను సహితం పణంగా పెట్టడం జరుగుతోంది. మహిళల ఆరోగ్యం – ఫిట్‌నెస్ సాధించుట వల్ల జీవనశైలి వ్యాధుల బారిన పడకుండా ఉండడం,మానసిక శ్రేయస్సు పెరగడం, శారీరక శక్తి జననం, సరైన సమయంలో నిద్ర పోవడం, ఏకాగ్రత పెరగడం, దీర్ఘ కాలిక ఆరోగ్య ప్రయోజనాలు కలగడం, శారీరక వ్యాయామాలకు సమయం కేటాయించడం లాంటి ఉపయోగాలు కలుగుతాయి. మహిళలకు అందుబాటులో ఉన్న సమయాన్ని తగు రీతిలో ప్రాధాన్యతాక్రమంలో గడపడం, దిన చర్యలో శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వడం, టెక్నాలజీ వాడుతూ తేలికగా పని చేయడం, సుసాధ్యం అయ్యే లక్ష్యాలను నిర్ణయించుకోవడం,అవసరం అయినపుడు పనిని ఇతరులకు కేటాయించడం, విశ్రాంతికి తగు సమయం కేటాయించడం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వడం లాంటివి విధిగా జరగాలి.

**మహిళా ఆరోగ్య పరిరక్షణ మార్గాలు:**


మహిళలు తమ పని ఒత్తిడిలో తగు పోషకాహారాన్ని తీసుకోవడంలో విఫలం అవుతూ ఉంటారు. అందరూ తిన్న తర్వాత మిగిలిన దానిని తిని తమ అనారోగ్యాలను కొని తెచ్చుకుంటారు. సమతుల పోషకాహారం తీసుకోవడం, పోషకాహారలోపాలను గమనించి ఆహార అలవాట్లు మార్చుకోవడం, ప్రతి రోజు తగు నీటిని తాగడం, బరువును అదుపులో ఉంచుకోవడం, పోషకాహారాన్ని మాత్రమే తయారు చేయడం, ప్రాసెస్డ్ ఫుడ్ వాడకాన్ని తగ్గించడం, శరీర స్వభావాన్ని బట్టి ఆహారం ఎంపిక చేసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటూ మహిళలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలి. మానసిక వికాసానికి అవసరమైన వ్యాయామాలు, ఒత్తిడి నియంత్రణ, మానసిక స్పష్టత, నిద్రలేమా సమస్యను దూరం చేయడం, ఆశావహ సామాజిక సంబంధాలను నెలకొల్పడం, నిలకడను పెంచుకోవడం, వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం, ఆత్మ గౌరవాన్ని కాపాడుతుంటే ముందుకు సాగడం లాంటివి కొనసాగించాలి.మహిళలు తమ జీవనశైలిని తగు రీతిలో మార్చుకుంటూ, పోషకాహారం తీసుకుంటూ, కుటుంబ శ్రేయస్సుతో పాటు తమ ఆరోగ్యం పరిరక్షించుతుంటూ, ఇతరులకు మార్గదర్శకులుగా నిలుస్తూ, ఆదర్శ మహిళగా దూసుకుపోతూ, సామాజిక చైతన్యాన్ని కలుగజేస్తూ, వృత్తిలో పాణిస్తూ ముందుకు సాగడానికి ప్రతినబూనాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## జీఎస్టీ 2.0 అమలు నేపథ్యంలో వ్యాపార, వాణిజ్య కేంద్రాలను సందర్శించిన కరీంనగర్ బిజెపి శ్రేణులు

**గూడ్స్ సర్వీస్ టాక్స్ పన్నుల తగ్గింపు (జీఎస్టీ ) పట్ల ప్రజలు, వ్యాపారులు సంతోషంతో ఉన్నారు..**
**నిత్యావసర వస్తువులకు 5 శాతం సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం పన్ను విధానాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు...**
**నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడు అంచెల విధానాన్ని తీసుక వచ్చి, పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు....**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రోగ్రాం కన్వీనర్ గుగ్గిల్లపు రమేష్ .....**







**కరీంనగర్:** కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ పన్నుల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని, జీఎస్టీ 2.0 పై ప్రజలు , వ్యాపార వాణిజ్య వర్గాలు సంతోషంతో ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ అన్నారు. నూతన జిఎస్టి అమలైన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి శ్రేణులు పట్టణంలోని పలు వాణిజ్య, వ్యాపార కేంద్రాలను సందర్శించి , వ్యాపారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జీఎస్టీ ప్రోగ్రాం కన్వీనర్ గుగ్గిల్లపు రమేష్, కో కన్వీనర్లు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కన్న కృష్ణ, రంగు భాస్కరాచారి లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే అన్ని రకాల ముఖ్యమైన వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడుఅంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి , ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు.ఈ నిర్ణయం వల్ల భారతీయ ప్రజలందరికీ ,వినియోగదారులకు, వ్యాపారాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుందన్నారు. ప్రధానంగా గతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, బీడీలు, లగ్జరీ వస్తువులు , జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జిఎస్టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం, 18 శాతం నుండి కేవలం 5 శాతం కి తగ్గిందన్నారు. టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరణాలపై గతంలో ఉన్న 28 శాతం జీఎస్టీ ఇప్పుడు 18 శాతం కి తగ్గిందని దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయ న్నారు. హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని , మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ రేట్ల తగ్గింపుల వల్ల కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రజల మేలు , సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచనచేసి జిఎస్టిలో పెనుమార్పులు చేపట్టిందన్నారు.ముఖ్యంగా నిత్యావసర వస్తువులపై పన్నులు తగ్గించడం వల్ల వినియోగదారుల చేతిలో డబ్బు మిగిలి, డిమాండ్ పెరుగుతుందని , దేశీయ మార్కెట్లు మరింత ఆకర్షణీయంగా మారి, దేశీయ వస్తువులకు డిమాండ్ పెరిగి, ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు తగిన మద్దతు లభిస్తుందన్నారు. అలాగేప్రపంచ వ్యాపారాలకు భారత మార్కెట్ ఒక ఆకర్షణ గా నిలవబోతుందన్నారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ సుంకాల ప్రభావాన్ని తట్టుకోవడానికి, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తు, వినియోగదారుల పన్ను భారాన్ని తగ్గించడానికి చర్యలు చేపట్టిందన్నారు. రాబోయే కొన్ని నెలల్లో ఈ సాహసోపేతమైన సంస్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో ప్రపంచ దేశాలకు అర్థమవుతుందన్నారు. జీఎస్టీ పై సంచలన నిర్ణయం తీసుకొని , ప్రజలకు వినియోదారులకు పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , కేంద్ర ప్రభుత్వానికి, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, గుడ్ల శ్రీనివాస్ , అవదుర్తి శ్రీనివాస్, తనకు సాయి, మాసం గణేష్ , నాంపల్లి శ్రీనివాస్, తోట అనిల్, రాజు, కోటేశ్వర్, లడ్డు ముందడ, మునీందర్ లతోపాటు పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గత వైసీపీ ప్రభుత్వం కన్నా కూటమి ప్రభుత్వం మరీ దారుణం



**ఆదోని :**మితిమీరిన ఇసుక దందా తారస్థాయికి చేరిందని పట్టణ అధ్యక్షులు వై.సాయినాథ్ గారు ధ్వజమెత్తారు, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతిపక్షనాయకుడిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు గారు అధిక ఇసుక ధర మీద గోల చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి అయితే ఎన్నికల్లో ఇసుకను ఉచితంగా అందిస్తానని మాయ మాటలు చెప్పి ప్రభుత్వం చేపట్టిన తర్వాత ఉచిత ఇసుకను అందించడంలో విఫలం చదరన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. ఆదోనిలో 5 టన్నుల టిప్పర్ ఇసుక ?25000/ కు మించే అమ్ముతున్నారన్నారు. అధికారులు చూసి చూడనట్లు ప్రేక్షకపాత్ర వహించడం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి గారు స్పందించలేని పరిస్థితిలో ఉన్నారని ఈ విషయంపై ఎమ్మెల్యే గారు అసెంబ్లీలో మాట్లాడతానని ప్రజలుకు చెప్పడం చూస్తుంటె ఇసుక మాఫియా ఏ స్థాయిలో ఉందొ గమనించవచ్చన్నారు. అయితే ఇసుక మాఫియాను నడిపిస్తున్నది ఎవరని ప్రశ్నించారు. జీఎస్టీ తగ్గించినా కూడా ఇసుక ధరలో మార్పు లేదు పైగా మరింతగా పెరగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ విషయంపై ఎవరికి పిర్యాదు చేసిన చర్యలు ఉండవని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, మధ్య తరగతి వారు ఇసుకను కొనలేని పరిస్థితిలోకి తీసుకొచ్చారు. సొంతింటి కల నెరవేర్చుకోలేని స్థితికి తీసుకొచ్చిన మాటల ప్రభుత్వమన్నారు. కూటమి ప్రభుత్వం ఊరకనే బ్యానర్లు వేసి ఉచిత ఇసుక అందిస్తున్నామని డప్పు కొట్టడం కన్నా ప్రత్యక్షంగా ఉచిత ఇసుకను అందించేల చర్యలు తీసుకొవాలని కోరుతున్నాము అని అన్నారు. గతంలో ప్రతి విషయంలో ప్రజా వ్యతిరేక విధానంపై స్పందించిన జనసేన మల్లప్ప గారు ఇప్పుడు మిన్నకుండడంలో ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇసుక దందాను అరికట్టలేని సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్ దొకా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతి రావు, పట్టణ యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు శ్రీనిత్ పాల్గొన్నారు

## గోడ్డు మర్రి గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్ టిబి డ్రగ్స్ మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమం





**అనంతపురం :**ఎల్లనూరు మండలం గోడ్డుమరి గ్రామంలో చైల్డ్ ఫండ్ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ టిబి డ్రగ్స్ మత్తు పదార్థాల అవ గాహన కార్యక్రమంఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎం ఎల్ హెచ్ పి సౌజన్య 104 స్టాఫ్ రవికుమార్ పురుషోత్తం పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ టీబి డ్రగ్స్ మత్తు పదార్థాల అవగాహన కార్యక్రమం లో ఐ ఈసి క్యాంపింగ్ ప్రోగ్రాం ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో యల్లనురు మండలంగొడ్డుమర్రి విలేజ్ లో ఐఈసి క్యాంపింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సౌజన్య మాట్లాడుతూ ఇప్పుడు సీజనల్ వ్యాధులపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి డ్రగ్స్ మత్తు పదార్థాలపై బానిస కాకుండా మంచి భవిష్యత్తు మంచి దారిలో నడుచుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమాల్లో చైల్డ్ ఫండ్ఇండియా ఫండ్ లింక్ వర్కర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ డ్రగ్స్ హెచ్ఐవి ఎయిడ్స్ టిబి సుఖ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ హెచ్ఐవి ఎలా వస్తుంది ఎలా రాదు ఒకవేళ హెచ్ఐవి వస్తే మనకు ఎక్కడ మందులు దొరుకుతాయి హెచ్ఐవి ఎయిడ్స్ జీవిస్తున్న వారి పట్ల చిన్న చూపు వివక్షత చూడకుండా వారిని సమాజంలో జీవించేలా చూడాలని తెలియజేయడం జరిగింది అలాగే ఏపీ శాక్స్ యాప్ యాక్ట్ 2017 టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ లక్ష్మీనారాయణమ్మ ఎం ఎల్ హెచ్ పి సౌజన్య 104 స్టాఫ్ రవికుమార్ పురుషోత్తం ఆశా వర్కర్ నాగేశ్వరిపాల్గొనడం జరిగింది

బుధవారం, సెప్టెంబర్ 24, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

# ఆధార్ నమోదు ఈనెల 23-26 వరకు ఎంపీడీవో సాయి మనోహర్



**ధర్మవరం సెప్టెంబర్ 23:**దసరా సెలవుల నేపథ్యంలో ఆధార్ నమోదు, సవరణ కోసం ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడమైందని ధర్మవరం ఎంపీడీవో సాయి మనోహర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ..ఈనెల 23 నుంచి 26 వరకు ఎంపిక చేసిన గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు సవరణ నిర్వహిస్తామన్నారు. సచివాలయాల సిబ్బందికి ఇప్పటికే సాఫ్ట్వేర్ వినియోగం, బయోమెట్రిక్ విధానం తదితర అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చామని తెలిపారు.

# ఆర్డీటీని అడ్డం పెట్టుకున్న వైసీపీ రాజకీయాలు చేస్తోందిఅసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అనంతపురం :**ఆర్డీటీ సమస్య పై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ ని కలిసిన ఉమ్మడి జిల్లా నేతలుఆర్డిటీని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్న లోకేష్ దీనిపై కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని చెప్పిన లోకేష్ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించారన్న లోకేష్ త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని లోకేష్ హామీఇచ్చారన్నారు అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాట ఆర్డీటీ సంస్థ అనంతపురం జిల్లాకు జీవనాడి లాంటిదని విద్య, వైద్యం, గృహ నిర్మాణం, వ్యవసాయంలో వారు అందిస్తున్న సేవలు వెలకట్ట లేవని ఇప్పటికే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ని కలిశా మని ఇప్పుడు మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారని కచ్చితంగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అవుతుందన్న గత కొన్ని రోజులుగా ఆర్డీటీ అంశాన్ని వైసీపీ రాజకీయం చేస్తోందని ప్రజల్ని రెచ్చగొడుతోంది.వీటినిఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తిచేశారు ఆర్డీటీని కాపాడే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు


# అనంతపురంలో ఆలయాల పునర్నిర్మాణాలకు సహకారం అందించండిదేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి





**అనంతపురం :**అమరావతిలోని మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే దగ్గుపాటి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర–కోదండరామ స్వామి ఆలయానికి సంబంధించి విజ్ఞప్తిఆలయ పునర్నిర్మాణానికి రూ. 4. 50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తిసానుకూలంగా స్పందించారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్ని ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ

# అల్లూరి: చెత్తడి నేలలను పరిరక్షించే బాధ్యత అందరి పైన ఉంది



**అల్లూరి జిల్లా :**
చిత్తడి నేలలను పరీక్షించే బాధ్యత అందరి పైన ఉందని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వెట్ ల్యాండ్స్ రూల్స్ –2017 ప్రకారం చెత్తడి నేల గుర్తింపు సరిహద్దులు, నోటిఫికేషన్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏపీ ఎస్ ఏసి ద్వారా రంపచోడవరం డివిజన్లో 71 వెట్ ల్యాండ్స్ గుర్తించామన్నారు. వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు.

# అనుమతులు తప్పనిసరి: అల్లూరి ఎస్పీ



**అల్లూరి జిల్లా :** శాంతి భద్రతలకు భంగం కలగకుండా దసరా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ సోమవారం ప్రజలకు సూచించారు. దసరా మండపాలు, పందిళ్ళ ఏర్పాటు చేసు కోవడానికి అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. విగ్రహా ల వద్ద తాత్కాలిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మండపాలు వద్ద డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టములు ఉపయోగిం చకూడదన్నారు. నిబంధనలు పాటిస్తూ పండగ ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.

# దసరా ఉత్సవాల్లో ప్రత్యేక పూజ

**టీటీడీ మాజీ పాలక మండల సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి సెప్టెంబర్ 23 ):** రాయచోటి కొత్తపేట రోడ్, ఠాగూర్ వీధి వద్ద దసరా ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహా పూజకు కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ ఆహ్వానానుసారం రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు ముగిసిన తరువాత తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రసాద్ బాబు ఉత్సవాలను భక్తి, శ్రద్ధతో నిర్వహిస్తున్న కమిటీని అభినందించి, అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# పండించిన పంటలకు పత్తికి గిట్టుబాటు ధరలు కల్పించాలి

**ఆదోని :**అధిక పెట్టుబడులతో పాటు కష్టనష్టాలను జయిస్తూ సాగు చేసి వచ్చిన పంట దిగుబడులకు కనీస మద్దతుదరా కల్పించకపోవడం సిగ్గుచేటని సిపిఐ ఆదోని మండల కార్యదర్శి కల్లుబావిరాజు విమర్శించారు. మంగళవారం ఆదోనివ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందు గారు కి.వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో నాయకులు,సిపిఐ ఆదోని మండల కార్యదర్శి కల్లుబావిరాజు,రైతు సంఘం ఆదోని డివిజన్ కార్యదర్శి మాదిరి ఎల్లప్ప, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ.


మదిరి శాఖ కార్యదర్శి, అస్లాం.మండిగిరి సిపిఐ నాయకులు శేషప్ప మాట్లాడుతూ జిల్లాలో 2025 ఖరీఫ్ పత్తి, ఉల్లి,టమోటా, మిర్చి,కంది,వేరుశనగ, మొక్కజొన్న,ఆముదం,కొర్ర, సజ్జ తదితర పంటలు సాగు చేశారని గుర్తు చేశారు. దాదాపు 40శాతం ఉల్లి, టమోటా పంటలను రైతులు సాగు చేయడం జరిగిందన్నారు. ఆదోని,ఎమ్మిగనూరు,నందవరం, గోనెగండ్ల,మంత్రాలయం, కోసిగీ, పెద్దకడబూర్,ఆలూర్, పత్తికొండ,తుగ్గలి,దేవనకొండ, గూడూరు,బెళగల్,కర్నూల్, కల్లూరు మండలాల్లో ఎక్కువ శాతం ఉల్లిపంట వేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు.టమోటో పంటను ఆస్పరి,పత్తికొండ,దేవనకొండ, తుగ్గలి,మద్దికేర మండలాల్లో సాగు చేశారన్నారు.ఉల్లి ధర పతనమైందని,టమోటో



ధర పూర్తిగా తగ్గిపోయిందని, మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక పండిన పంట నిలువ ఉంచుకోలేక వ్యాపారస్తులు అడిగిన ధరలకే క్వింటానికి రూ.,100–200లకే అమ్ముకోవడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవలసిన కూటమి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.చివరకు క్వింటానికి ఉల్లిని రూ.,1200 ప్రకారం కొనుగోలు చేస్తామని మొదలుపెట్టిందని ఆగ్రహ వ్యక్తం చేశారు.పూర్తిగా రైతుల నుండి కొనుగోలు చేయకుండా అరకొర కొనుగోలు చేసి చేతులు దులుపుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.మరల మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరలకు అమ్ముకున్న రైతులకు మిగిలిన మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిందని,అది సరిగా అమలు కావడం లేదన్నారు.ఈ రకంగా ఉల్లి టమాట రైతులు పూర్తిగా నష్టపోవడం జరిగిందన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ లో వేసుకున్న పంటలన్నిటిని సెప్టెంబర్ 20 నుండి 21 వరకు 15 మండలాలు పరిశీలన చేయడం జరిగిందన్నారు. పరిశీలన లో రైతులు చెప్పిన మాటల ప్రకారం పంటలకు పెట్టిన పెట్టుబడి ఖర్చు ఉల్లికి టమాటాకు లక్ష రూపాయలు పైబడి ఖర్చు అయిందని, అదేవిధంగా సజ్జ,రాగి,కొర్ర, మొక్కజొన్న తదితర పంటలకు ఎకరాకు రూ.,40వేలు పెట్టుబడి ఖర్చు అవుతుందని రైతులు చెప్పడం జరిగిందని తెలిపారు.ప్రతి పంట పరిశీలన చేస్తే అధిక వర్షాల వల్ల తెగుళ్లు వచ్చి పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకోలేని పక్షంలో వ్యవసాయం చేసేందుకు భవిష్యత్ తరం యువత మొగ్గు చూపుకపోవడం వంటి సంఘటనలు ఎదురవుతాయి అన్నారు.ఈ రకంగా పరిశీలనలో రైతుల చెప్పిన ప్రకారం పత్తి కి క్వింటానికి రూ.,10వేలు రూపాయల ప్రకారం రైతుల నుండి ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలన్నారు.అదేవిధంగా ఉల్లిని క్వింటాల్ రూ.,3వేలు ప్రకారం కొనుగోలు చేయాలని, టమాటో కేజీ రూ.,20 ప్రకారం కొనుగోలు చేయాలని,కంది పంటను క్వింటాల్ రూ.,10 వేల ప్రకారం కొనుగోలు చేయాలని,సజ్జ పంటను క్వింటాల్ రూ.,3వేలు ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు

# శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని పల్లె సింధూర రెడ్డి

**శ్రీ సత్యసాయి :**సత్యసాయి వేడుకల సందర్భంగా పనుల ఏర్పాట్లకు తక్షణం రాష్ట్ర మంత్రులతో కమిటీ వేయాలని రాష్ట్ర అసెంబ్లీ ద్వారా ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కోట్లాది మంది ప్రజల ఆరాధ్య దైవమైన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలు నవంబర్ మాసంలో ప్రారంభమవుతాయని ,అందుకు తగిన ఏర్పాట్లకు ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరారు. ఇప్పటికే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వందవా జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రికి ,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో జరుగుతున్న శాసన సభ సమావేశాల సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో



మంగళవారం అసెంబ్లీలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జన్మదిన వేడుకల సందర్భంగా నిధుల మంజూరు, అభివృద్ధి పనులు, వసతి ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయం తోత్సవాలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీతోపాటు దేశ విదేశాల నుంచి వివిఐపీలు వీఐపీలు పలుదేశాలకుచెందినఅధినేతలు ,గవర్నర్లు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు విచ్చేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమని ఈ ప్రాంతానికి ప్రపంచ దేశాల నుంచి సత్యసాయి బాబా 100 వ జన్మదిన వేడుకలకు సుమారు 10 లక్షలకు పైగా బాబా భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందుకు పుట్టపర్తిలో పలు అభివృద్ధి పనులు రోడ్లు,డ్రైనేజీత్రాగునీరు ,వైద్యం ,విద్యుత్ ,పుట్టపర్తి చిత్రావతి సుందరీకరణ పనులకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి రూ 105 కోట్ల తో డీపీఆర్ ప్రాజెక్టు పంపడం జరిగిందని వెల్లడించారు. బాబా జయంతోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, రైల్వే రవాణా సౌకర్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సాధించి బాబా వేడుకల సందర్భంగాజరిగేశతాజయంతోత్సవాలకు రాష్ట్ర మంత్రులతో ఒక కమిటీ వేసి ఏర్పాట్ల పర్యవేక్షణ చేపట్టాలని ,అందుకు తగిన నిధులు కేటాయించి తక్షణం విడుదల చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రత్యేకంగా కోరారు.

# ఆర్డిటి మనుగడకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ల హామీ .... ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**సింగనమల :**ఆర్డీడీకి సంబంధించిన ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ విషయమై అనంతపురం ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విద్య,ఐటి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ వినతి చేశారు. నేతలందరూ ఆర్.డి.టి. సంస్థ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ ఆర్డిటిని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు . కూడా ఆర్డిటి గురించి ప్రత్యేక దృష్టి సారించినట్లు నారా లోకేష్ పేర్కొన్నారు. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రివర్యులు నారా లోకేష్ లు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఆర్డిటిని కలిసికట్టుగా కాపాడుకుంటాం .... ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో దశాబ్దాలుగా విద్య, వైద్యాన్ని పేదలకు అందిస్తున్న ఆర్డిటిని జిల్లా ప్రజా ప్రతినిధులమంతా



ఐక్యమత్యంతో కాపాడుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ నేతలు రాజకీయ ఉనికి కోసం చేసే మోసపు చర్యల్ని ప్రజలందరూ గమనిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పార్టీ అబద్ధాలకు నిలయంగా మారిందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.ఈ భేటీలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి,పెనుగొండ ఎమ్మెల్యే సవితమ్మ ,రాయదుర్గం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ,రాప్తాడు



ఎమ్మెల్యే పరిటాల సునీత ,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్,మడకశిర ఎమ్మెల్యే రాజు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు.

# లోపాలు లేకుండా ఓటర్ల జాబితా పరిశీలన

**కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్ టేబుల్ టాప్ వ్యాయామంపై బిఎల్వోలకు అవగాహన 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి**

**కర్నూలు :**కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2002 ఓటర్ల జాబితా డేటాను 2025 డేటాతో సరిపోల్చే టేబుల్ టాప్ వ్యాయామాన్ని లోపాలు లేకుండా పూర్తి చేయాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బీఎల్వోలకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ – 2025 కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్పెషల్ సమ్మరీ రివిజన్



– 2025 కోసం ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ 2002, 2025 ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించి డేటా మ్యాపింగ్ చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఖచ్చితత్వం కోసం డూప్లికేట్ పేర్ల తొలగింపు, మరణాలు, చిరునామా మార్పులు వంటి అంశాలను సవరించి సమగ్ర జాబితా రూపొందించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియను ఈ నెల 25లోపు పూర్తిచేసి, నెలాఖరుకు కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఓటర్లు తమ వివరాలను https://ceoandhra.nic.in లేదా ERO NET ద్వారా తనిఖీ చేసుకోవచ్చని సూచించారు. ఫారం 6, 7, 8 సవరణల కోసం స్థానిక బీఎల్వోను సంప్రదించవచ్చని తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ceoandhra.nic.in వెబ్సైట్ను సందర్శించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, వాజిద్, ఆర్ఐలు రాజు, సుహైద్ తదితరులు పాల్గొన్నారు

# నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ “

**15 బూత్ ఇంచార్జ్ సయ్యద్ ముక్తార్ మహమ్మద్ ఆధ్వర్యంలో**

**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 23 :**ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నూతనముగా ప్రజలకు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఫోటో పెట్టి రవాణా క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, సోదరులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు లక్కిరెడ్డి పల్లి టౌన్ రేషన్ షాప్ 29 కు సంబదించిన రేషన్ కార్డులను కార్డు దారులకు పంపిణీ చేస్తున్న లక్కిరెడ్డిపల్లి టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల బిసి నాయకులు విజయ భాస్కర్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. మాట్లాడుతూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి నియోజక వర్గ అభివృద్ధి కోసం ఏంతో కృషి చేస్తున్నారని అలాగే ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ప్రజలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డ్ లను నూతన టెక్నాలజీ తో క్యూ ఆర్ కోడ్ తో కూడిన రేషన్ కార్డులను ఉచితముగా పంపిణీ చేస్తున్నారనిమండలంలోని డీలర్ల వద్ద లబ్ధి దారులు వేలి ముద్రలు వేసి కార్డును తీసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో సాదుల్ల, డాక్టర్ వెంకట క్రిష్ణ, మహమ్మద్ రఫిక్, ముక్తియార్, అమిర్ బాష,రవీఆచారి, చోటా, మల్లికార్జున,చంద్రశేఖర్, గంగాధర్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు



# బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా సౌరవ్ గంగూలీ



కోల్‌కతా: బెంగాల్ క్రికెట్ సంఘం ( క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్) అధ్యక్షుడిగా మరోసారి టీమిండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీఎన్నికయ్యారు. సీఏబీ 94వ వార్షిక జనరల్ సమావేశాల్లో సౌరవ్ గంగూలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆరేళ్ల తర్వాత మళ్లీ గంగూలీ బెంగాల్ క్రికెట్‌లో కీలక పాత్ర పోషించనున్నారు. గతంలో బెంగాల్ టైగర్ సౌరవ్ 2015 నుంచి 2019 వరకు రాష్ట్ర క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా చేశారు. సోదరుడు స్నేహాశిశ్ గంగూలీ స్థానంలో సౌరవ్ గంగూలీ బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఏబీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీతో పాటు ఇతర కీలక పదవులకు కూడా అపాయింట్‌మెంట్ జరిగింది. సౌరవ్ గంగూలీ ఎన్నికపై సీఏబీ ఎలక్టోరల్ ఆఫీసర్ సుశాంత్ రంజన్ ఉపాధ్యాయ ప్రకటన చేశారు. స్నేహాశిశ్ గంగూలీ మూడేళ్ల పాటు అధ్యక్షుడిగా చేశారు.టీమిండియాకు సౌవ్ గంగూలీ సారధ్య బాధ్యతలు నిర్వర్తించాడు. 2019 నుంచి 2022 వరకు బీసీసీఐ అధ్యక్షుడిగా చేశారు. ఐసీసీ మెన్స్ క్రికెట్ కమిటీలో కీలక పదవిలో చేశారు. మళ్లీ బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల సౌరవ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో ప్రేక్షకుల కెపాసిటీ పెంచేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సౌరవ్ చెప్పారు. వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్‌కప్‌కు కూడా ప్రియార్టీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# వార్ వన్‌సైడేనా గ్రేటెస్ట్ రైవల్రీ ఇక పాతమాటేనా



ప్రపంచ క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లకు (ఏ ఫార్మాట్‌లో అయినా) ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అనధికారికంగా అది తుపాకులు, తూటాలు లేని సమరం. అభిమానులకది మైదానంలో ఇరుజట్ల నుంచి 11 మంది ఆయుధాలు లేని సైనికులు బంతి, బ్యాట్‌తో హోరాహోరీగా పోరాడే రణక్షేత్రం. రెండు జట్ల నుంచి దిగ్గజ ఆటగాళ్లెందరో ఈ సమరాన్ని తమదైన ఆటతో రక్తికట్టించి నరాలు తెగే ఉత్కంఠతో కూడిన ఎన్నో చిరస్మరణీయ మ్యాచ్‌లను క్రికెట్ ప్రేక్షకులకు అందించారు. దాయాదుల పోరు అంటే టీవీలకు అతుక్కుపోని క్రికెట్ అభిమాని ఉండడు అనేది అతిశయోక్తేం కాదు. క్రికెట్‌లో 'గ్రేటెస్ట్ రైవల్రీ' అని ఈ రెండు జట్లు ఆడే మ్యాచ్‌లకు పేరుంది. కానీ ఇదంతా నిన్నటి మాట. కొన్నేండ్లుగా వార్ వన్‌సైడే అవుతున్నది. తాజాగా భారత టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్ అయితే 'ఇకనుంచి ఆ జట్టును 'ప్రత్యర్థి' అనొద్దు' అని చెప్పడం చర్చనీయాంశమైంది.యూఏఈ వేదికగా జరుగుతున్న ఆసియా కప్‌లో భాగంగా సూపర్-4 దశలో ఆదివారం (సెప్టెంబర్ 21) పాకిస్థాన్‌తో మ్యాచ్ ముగిశాక పాత్రికేయులతో సూర్య మాట్లాడుతూ.. 'మీరు ఇకనుంచి పాకిస్థాన్‌తో మాకు జరిగే మ్యాచ్‌లకు ప్రత్యర్థి అనే పదం వాడొద్దు. నా వరకైతే రెండు జట్లు ఒక 15 మ్యాచ్‌లు ఆడాయని అనుకుందాం. అందులో ఇరు జట్లు 7-7తో సమంగా ఉంటేనో లేక 8-7తో ఉంటేనో వాళ్లు మెరుగైన క్రికెట్ ఆడారని అనుకోవచ్చు. కానీ 13-0, 10-1తో ఉంటే అది ఎంతమాత్రమూ మీరంటున్న వైరం కాదు' అని చెప్పాడు. సూర్య చెప్పింది అక్షర సత్యం. ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. సరిహద్దు సమస్యలతో ఇరుజట్ల మధ్య 2012 నుంచి ద్వైపాక్షిక సిరీస్‌లు లేనందున ఐసీసీ, ఆసియా కప్ వంటి ఈవెంట్స్‌లో మాత్రమే భారత్, పాక్ తలపడుతున్నాయి. వాటిలో ఒకటి అరా తప్ప వార్ వన్‌సైడే.మనదే ఆధిపత్యం.వన్డే ప్రపంచకప్‌లో ఇరుజట్లు 8 సార్లు తలపడితే ఎనిమిదింటిలోనూ భారత్‌దే విజయం. టీ20 ప్రపంచకప్‌లో 8 మ్యాచ్‌లు ఆడితే భారత్ 6 గెలవగా పాకిస్థాన్ ఒకటి గెలవగా ఒక మ్యాచ్ డ్రా అయింది. చాంపియన్స్ ట్రోఫీలో ఆరు మ్యాచ్‌లు ఆడితే దాయాదులు తలా 3 మ్యాచ్‌ల్లో విజయాలు సాధించారు. 2007 నుంచి టీ20లలో 15 సార్లు తలపడితే టీమ్‌ఇండియా ఏకంగా 12 సార్లు గెలువగా పాక్ నెగ్గింది రెండే. మియందాద్ కుప్పిగంతుల నుంచి కోహ్లీ సిక్సర్ వరకూ.. టెస్టుల్లో 1952 నుంచి దాయాదులు తలపడుతున్నా వన్డేల్లో 1978 నుంచి మొదలయ్యాయి. వన్డే ప్రపంచకప్‌లో చిరకాల ప్రత్యర్థులు ముఖాముఖి తలపడుతున్నది 1987 నుంచే.. 1992 వన్డే వరల్డ్ కప్‌లో ఈ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత వికెట్ కీపర్ కిరణ్ మోరే శ్రుతి మించి అప్పీల్ చేస్తున్నాడని అతడిని వెక్కిరిస్తూ జావేద్ మియాందాద్ కుప్పిగంతులు వేయడం అభిమానులకు ఇప్పటికీ గుర్తే. 1996 ప్రపంచకప్ క్వార్టర్స్‌లో భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్‌ను పాక్ బ్యాటర్ అమీర్ సొహైల్ కవ్వించడం.. 1986లో జావేద్ మియందాద్ ఆస్ట్రల్ ఆసియా కప్‌లో ఆఖరి బంతికి సిక్స్ కొట్టడం.2003 వన్డే ప్రపంచకప్‌లో వసీం అక్రమ్, వకార్ యూనిస్, షోయభ్ అక్తర్ వంటి పేసర్లను చీల్చి చెండాడుతూ సచిన్ 98 పరుగుల ఇన్నింగ్స్.. 2010లో ఆసియా కప్‌లో ఒకెత్తుఅయితే 2007 టీ20 ప్రపంచకప్ సమరం మరో ఎత్తు. గ్రూప్ స్టేజ్‌లో బాల్ అవుట్ ద్వారా ఫలితం తేలడం.. ఫైనల్‌లో మిస్బావుల్ హక్ ఇచ్చిన క్యాచ్‌ను శ్రీశాంత్ అందుకోవడం.. వంటి ఎన్నో మ్యాచ్‌లు దాయాదుల పోరుకు మరింత వన్నె తీసుకొచ్చాయి. 2022లో మెల్‌బోర్న్ వేదికగా విరాట్ కోహ్లీ (82బి) చేసిన ఒంటరిపోరాటం మరో ఎత్తు. హారీస్ రాఫ్ బౌలింగ్‌లో కొట్టిన రెండు సిక్సర్లు భారత అభిమానులెవరూ మరిచిపోరు.వార్ వన్‌సైడే.కానీ 2023 వన్డే ప్రపంచకప్, 2024 టీ20 ప్రపంచకప్‌తో ఈ ఏడాది ముగిసిన చాంపియన్స్ ట్రోఫీతో పాటు తాజాగా ఆసియా కప్‌లోనూ పాక్ ప్రదర్శన నానాటికీ తీసికట్టుగా మారుతున్నది. పాక్ ప్రదర్శనపై ఆ జట్టు సీనియర్లు అక్రమ్, అక్తర్ వంటివారయితే బహిరంగంగానే పాక్ ఆటగాళ్ల ఆటతీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బలహీనంగా పాక్‌గతంతో పోల్చితే పాకిస్థాన్ జట్టు బలహీనంగా తయారైంది. పాక్‌కు బౌలింగే బలం. ఇమ్రాన్ ఖాన్, వసీం అక్రమ్, వకార్, అక్తర్ వంటి హేమాహేమి పేసర్లను అందించిన పాక్‌కు ఇప్పుడు ఆ స్థాయి బౌలర్ లేడు. షహీన్ షా అఫ్రిది ఆరంభంలో ఆ కొరతను తీర్చుతాడని అనుకున్నా గత రెండేండ్లుగా అతడి ప్రదర్శన నానాటికీ దిగజారుతున్నది. రౌఫ్ ఎప్పుడు జట్టులో ఉంటాడో తెలియని పరిస్థితి. నిత్యం హెడ్‌కోచ్‌ల మార్పు, జట్టులో బంధుప్రీతి, స్టార్ ఆటగాళ్ల నిలకడలేనితనంతో పాటు దేశవాళీ క్రికెట్‌ను గాలికొదిలేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిర్వహణ వైఫల్యం వంటివి ఆ జట్టుకు శాపంగా మారాయి. ఒకవైపు టీమ్‌ఇండియా.. ఐపీఎల్, స్థానికంగా క్రికెట్ లీగ్‌లు, దేశవాళీలో సౌకర్యాలను మెరుగుపరుచుకుని యువ ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లుగా తీర్చిదిద్దుతుంటే పాక్ మాత్రం ఆ దేశ రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లాగే అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నది.

# అభిషేక్ విజయం వెనుక యువరాజ్‌ది కీలక పాత్ర.



ఆసియా కప్‌లో భాగంగా ఆదివారం పాకిస్థానతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఏడు వికెట్ల తేడాతో పాక్‌ను మట్టికరిపించింది. ఈ విజయంలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కీలక పాత్ర పోషించాడు. 39 బంతుల్లో ఐదు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 74 పరుగులు చేసి పాక్ బౌలర్లను బెంబేలెత్తించాడు. అతని విధ్వంసక ఇన్నింగ్స్ లక్ష్యాన్ని సులభంగా ఛేధించేందుకు దోహదపడింది. అభిషేక్‌పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అతడి తండ్రి రాజ్‌కుమార్ శర్మ స్పందించారు.'అభిషేక్‌కు సహజసిద్ధంగానే టైమింగ్, పవర్ ఉంది. వాటికి కావాల్సిన డైరెక్షన్‌ను యువరాజ్ సింగ్ అందించాడు. అభిషేక్‌కు యువరాజ్ గురువు. తన అనుభవాలను అభిషేక్‌తో పంచుకునేవాడు. పరిస్థితులకు తగ్గట్టు ఆటతీరును మార్చుకోవాలనే సూత్రాన్ని తరచుగా చెబుతుండేవాడు. వ్యక్తిగత లక్ష్యాల కోసం కాకుండా, 1987 నుంచే.. 1992 వన్డే వరల్డ్ కప్‌లో ఈ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత వికెట్ కీపర్ కిరణ్ మోరే శ్రుతి మించి అప్పీల్ చేస్తున్నాడని అతడిని వెక్కిరిస్తూ జావేద్ మియాందాద్ కుప్పిగంతులు వేయడం అభిమానులకు ఇప్పటికీ గుర్తే. 1996 ప్రపంచకప్ క్వార్టర్స్‌లో భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్‌ను పాక్ బ్యాటర్ అమీర్ సొహైల్ కవ్వించడం.. 1986లో జావేద్ మియందాద్ ఆస్ట్రల్ ఆసియా కప్‌లో ఆఖరి బంతికి సిక్స్ కొట్టడం.2003 వన్డే ప్రపంచకప్‌లో వసీం అక్రమ్, వకార్ యూనిస్, షోయభ్ అక్తర్ వంటి పేసర్లను చీల్చి చెండాడుతూ సచిన్ 98 పరుగుల ఇన్నింగ్స్.. జట్టు కోసం ఆడాలని సూచించేవాడు. యువీ మార్గదర్శకత్వంలోనే అభిషేక్ ఉత్తమ క్రికెటర్‌గా ఎదిగాడు' అని రాజ్‌కుమార్ శర్మ పేర్కొన్నారు .అలాగే శుభ్‌మన్ గిల్‌తో అభిషేక్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, వారిద్దరి మధ్య సోదరభావం ఉందని రాజ్‌కుమార్ శర్మ తెలిపారువారిద్దరూ పదేళ్ల వయసు నుంచి కలిసి ఆడుతున్నారని, ఒకరి బలాబలాల గురించి మరొకరికి తెలుసని అన్నారు. చిన్నవయసులో వారిద్దరూ కలిసి ప్రాక్టీస్ చేసేవారని, దేశం కోసం మ్యాచ్‌లు ఎలా గెలవాలో వారికి తెలుసని పేర్కొన్నారు. వారిద్దరూ ఇలాంటి ఎన్నో ఉత్తమ ఇన్నింగ్స్‌లు ఆడాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

# అమెరికా సంస్థలకూ ట్రంప్ సెగ హెచ్-1బీ వీసా ఫీజు పెంపుతో ఏటా రూ.1.24 లక్షల కోట్ల భారం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బీ వీసా ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచిన విషయం తెలిసిందే. అయితే విదేశీ కంపెనీలతో పాటు స్వదేశీ సంస్థలనూ అగ్రరాజ్యాధినేత తీసుకున్న ఈ నిర్ణయం గట్టిగానే ప్రభావితం చేయనున్నది. ఇకపై నైపుణ్యం, ప్రతిభ కలిగిన విదేశీ ఉద్యోగులను పనిలో పెట్టుకోవాలంటే అమెరికాలోని సంస్థలు భారీ మొత్తాల్లో ఖర్చు చేయాల్సి వస్తున్నది మరి.ఇలా ఇతర దేశాల వర్కర్లను అమెరికాలోకి తెచ్చుకోవడానికి అక్కడి సంస్థలు ఏటా రూ.1.24 లక్షల కోట్ల (14 బిలియన్ డాలర్ల)ను హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుములుగా చెల్లించాల్సి ఉంటున్నది. అయితే అమెరికాలో ఉన్న దేశ, విదేశీ సంస్థలు స్థానికులనే ఉద్యోగాల్లోకి తీసుకోవాలనే ఈ నిర్ణయం అని ట్రంప్ సర్కారు సమర్థించుకుంటున్నా.. దీన్ని మాత్రం ఆర్థిక నిపుణులు విమర్శిస్తున్నారు. ఈ నిర్ణయం అమెరికా ఆర్థిక వ్యవస్థనూ దెబ్బతీయగలదని హెచ్చరిస్తున్నారు. అందుకు తగ్గట్టే యూఎస్ కార్పొరేట్లు పెద్ద మొత్తాల్లో వర్క్ పర్మిట్ల కోసం వెచ్చించాల్సిన పరిస్థితి రాబోతున్నదంటూ వారంతా అంచనాలు వేస్తుండటం గమనార్హం.ఇదీ సంగతి.. అమెరికా సిటిజన్‌షిప్, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) వివరాల ప్రకారం గత ఏడాది కొత్తగా 1,41,000కుపైగా హెచ్-1బీ వీసాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో వీసాల కోసం నూతన దరఖాస్తులు వస్తే.. పెంచిన ఫీజు ప్రకారం అమెరికన్ కంపెనీలు 14 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి రావచ్చని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. విదేశీ ఇంజినీర్లు, సైంటిస్టులు, కోడర్స్‌పై సిలికాన్ వ్యాలీ పెద్ద ఎత్తునే ఆధారపడుతున్నది. అందుకే ఏటా వీరిని భారీగానే ఉద్యోగాల్లో అక్కడి కంపెనీలు నియమించుకుంటున్నాయి. ఈ క్రమంలో నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలనూ అకౌంటెన్సీ, హెల్త్‌కేర్ తదితర రంగాలకు చెందిన కంపెనీలు విరివిగా వాడేస్తున్నాయని యూఎస్‌సీఐఎస్ తెలియజేస్తున్నది. అలాగే నిరుడు ఆమోదం పొందిన దాదాపు 4 లక్షలకుపైగా హెచ్-1బీ దరఖాస్తుల్లో ఎక్కువమంది తమ వీసాలను రెన్యువల్ చేసుకుంటున్నవారేనని తేలింది. మరోవైపు హెచ్-1బీ వీసా ఫీజు పెంపు అంశంపై చాలా అమెరికన్ సంస్థలు న్యాయ పోరాటం చేయాలని చూస్తున్నట్టు వాటి తరఫు న్యాయవా దులు చెప్తున్నారు. కోర్టుల్లో ట్రంప్ నిర్ణయాన్ని సవాల్ చేసే వీలుందంటున్నారు. ఇప్పటికే టారిఫ్‌ల రగడ కోర్టుల మెట్లెక్కిన నేపథ్యంలో ఇది మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకు ంటున్నది.భారత్‌పై ప్రభావం తక్కువే: నాస్కామ్‌హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకుంటేనే లక్ష డాలర్ల ఫీజు కట్టాల్సి ఉంటుందని, కాబట్టి దేశీయ సంస్థలపై ప్రభావం తక్కువగానే ఉంటుందని భారతీయ ఐటీ పరిశ్రమల సంఘం నాస్కామ్ చెప్తున్నది. ఇప్పుడున్న వీసాదారులపై ఎలాంటి భారం పడబోదని అంటున్నది. నిజానికి ఇప్పటికే అమెరికాలోని భారతీయ, వాటి అనుబంధ సంస్థలు హెచ్-1బీ వీసాలపై ఆధారపడటం తగ్గించేశాయని, స్థానికులనే ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయని నాస్కామ్ గుర్తుచేసింది.

# ఫస్ట్ టైం ఇన్వెస్ట్‌మెంట్స్ చేస్తున్నారా



గత కొన్నేళ్లుగా మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ బాగా పెరిగాయి. చాలామందిలో వీటిపై అవగాహన పెరిగి డబ్బుని బ్యాంకుల్లో కాకుండా ఫండ్స్ రూపంలో ఇన్వెస్ట్ చేస్తున్నారు.డబ్బును సేవింగ్స్ లో దాచుకోవడం కంటే ఇన్వెస్ట్ మెంట్స్ లో పెట్టడం చాలా లాభదాయకం అని చాలామంది ఫైనాన్షియల్ అడ్వైజర్లు కూడా సజెస్ట్ చేస్తుంటారు. అయితే కొత్తగా ఇన్వెస్ట్ మెంట్స్ చేసేవాళ్లకు కొన్ని సందేహాలు ఉండడం కామన్. వాటిపై ఒక క్లారిటీ తెచ్చుకునే ప్రయత్నం చేద్దాం.ఓన్లీ ఫర్ లాంగ్ టర్మ్ఇన్వెస్ట్ మెంట్స్ అనేది కేవలం లాంగ్ టర్మ్ ను దృష్టిలో ఉంచుకుని చేయాలి. ఒకసారి ఇన్వెస్ట్ చేశాక వాటి గురించి ఎక్కువగా ఆలోచించ కూడదు. నాలుగైదు ఏళ్ల తర్వాత కచ్చితంగా లాభాలు వస్తాయనేది నిపుణులు చెప్పే మాట. అలాకాకుండా ఒక ఫండ్ లో ఇన్వెస్ట్ చేసి పెరిగిందా? తగ్గిందా? అని తరచూ కంగారు పడడం మంచిది కాదు. ఇన్వెస్ట్ మెంట్స్ అన్నాక మార్కెట్ ను బట్టి తగ్గుతూ పెరుగుతూ ఉంటాయి. కాభట్టి వాటి గురించి భయం లేనివాళ్లే ఇన్వెస్ట్ చేయాలి.స్టాక్స్ లెక్క వేరుమ్యూచువల్ ఫండ్స్ తో పాటు స్టాక్ మార్కెట్లో కూడా ఇన్వెస్ట్ చేయాలనుకునేవాళ్లు మీరు పెట్టబోయే కంపెనీ పని తీరుని బట్టి లాంగ్ టర్మ్‌ను దృష్టిలో ఉంచుకునే పెట్టుబడులు పెట్టాలి. అయితే వీటిలో రిస్క్ ఫ్యాక్టర్ ఎక్కువ. కాబట్టి మ్యూచువల్ ఫండ్స్ లా కాకుండా స్టాక్స్ ను తరచూ గమనిస్తూ ఉండడం మంచిది. మీరు ఎంచుకున్న కంపెనీ పని తీరు ఎలా ఉంది? దివాలా తీసే ప్రమాదం ఏమైనా ఉందా అన్నది గమనించాలి బ్యాలెన్స్‌డ్‌గా కూడా..ఇకపోతే మ్యూచువల్ ఫండ్స్ అయినా స్టాక్స్ అయినా.. ఇన్వెస్ట్ చేసేముందు ఆయా స్కీమ్స్ గురించి టర్మ్స్ అండ్ కాకుండా స్టాక్స్ ను తరచూ గమనిస్తూ కండిషన్స్ గురించి పూర్తిగా తెలుసుకోవాలి. మీ ప్రాధాన్యతలను బట్టి నిర్ణయం తీసుకోవాలి. రిస్క్ ను సేఫ్టీని బ్యాలెన్స్ చేస్తూ ఇన్వెస్ట్ చేసే విధానాలూ ఉన్నాయి. వాటి గురించి కూడా తెలుసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

# నష్టాలతో మొదలైన సూచీలు.




సోమవారం భారీ నష్టాలను చవిచూసిన సూచీలు మంగళవారం కూడా అదే ధోరణిలో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ ఐటీ రంగంలో అమ్మకాలు సూచీలు వెనక్కి లాగుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడం కూడా స్టాక్ మార్కెట్‌కు నెగిటివ్‌గా మారింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీసోమవారం ముగింపు (82, 159)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిలాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:10 గంటల సమయంలో సెన్సెక్స్ 135 పాయింట్ల నష్టంతో 82, 024 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 44 పాయింట్ల నష్టంతో 25, 157 వద్ద కొనసాగుతోందిసెన్సెక్స్‌లో అశోక్ లేలాండ్, మారుతీ సుజుకీ, వోడాఫోన్ ఐడియా, ఎమ్ అండ్ ఎమ్, టీవీఎస్ మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఎంఫసిస్, ట్రెంట్, అదానీ ఎనర్జీ, ఆసియన్ పెయింట్స్, నవుమా వెల్త్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 207 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 39 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.56గా ఉంది.

# ఆకాశమే హద్దుగా పుత్తడి



బంగారం భగ..భగ మండుతున్నది. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి సోమవారం మరో ఉన్నత శిఖరాలను అధిరోహించింది. పాలసీ నిర్ణయాలపై అమెరికా ఫెడరల్ రిజర్వు అధికారి కీలక వ్యాఖ్యలపై పెట్టుబడిదారులు వేచి చూసేదోరణి అవలంభించారు. ఫలితంగా గ్లోబల్ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు మరో రికార్డును సృష్టించాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర మరో రూ.2,200 ఎగబాకి రూ.1,16,200 పలికింది. అంతకుముందు ఇది రూ.1.14 లక్షలుగా ఉన్నదిఅలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగి పుత్తడి ధర రూ.2,150 ఎగబాకి రూ.1,15,650కి చేరుకున్నది. గ్లోబల్ మార్కెట్లో బుల్లిష్ ట్రెండ్ కారణంతో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి ఎగబాకాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో బంగారం ధర రూ.37,250 లేదా 47.18 శాతం

# పవన్ కళ్యాణ్ 'ఓజీ' లో అకిరా నందన్ కనిపించనున్నాడా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుళ్ మోహన్ జంటగా, సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై ఎనర్జిటిక్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ "ఓజీ" విడుదలకు రెడీ అవుతోంది. సెప్టెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం మీద ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమాలో పవన్ కుమారుడు అకిరా నందన్ కూడా నటించాడన్న ఊహాగానాలు మరింత జోరందుకున్నాయి. ఓజీ ఫస్ట్ సాంగ్ విడుదలైనప్పటి నుంచే కొంతమంది ఫ్యాన్స్, కొన్ని డిజైన్ డీటైల్స్, కళ్ల ఫోకస్ చూసి "ఇది అకిరా కళ్లే!" అని భావిస్తున్నారు. అయితే తాజాగా ఈ ఊహాగానాలను మరింత వేడెక్కించిన విషయం ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది ఓజీ సినిమా ఆధారంగా రూపొందించిన ఓ ఆన్‌లైన్ గేమ్‌లో కనిపించిన ఓ యంగ్ కుర్రాడి ఆన్‌లైన్ గేమ్‌లో కనిపించిన ఓ యంగ్ కుర్రాడి కళ్లపై ఇప్పుడు హాట్ డిబేట్ నడుస్తోంది. ఆ కళ్ల రూపాన్ని గమనిస్తే అవి పవన్ కళ్యాణ్ కళ్ళు కావు. కానీ చాలా మందికి అవి అకిరా కళ్లే అని అనిపిస్తున్నాయి. ఇలాంటి లుక్స్, గేమ్ హింట్స్ చూస్తుంటే అకిరా నందన్ ఓజీ సినిమా ద్వారా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చాడా అనే అనుమానం మరింత బలపడుతోంది. గతంలోనూ కొన్ని



ఓజీ ప్రోమో వీడియోలలో, ఫ్యాన్స్ కు అనుమానం వచ్చేలా కొన్ని యువకుల షాడోస్ కనిపించిన సంగతి తెలిసిందే. ఇక ఈ వార్తలు ఎంతవరకు నిజమో తెలియదు కాని అకిరా నిజంగానే ఓజీ చిత్రంలో ఉన్నాడా? లేదా అన్నది సినిమా రిలీజ్ అయితే కాని తెలియదు. ఒకవేళ ఇది నిజమైతే, పవన్ అభిమానులకు ఇది డబుల్ ట్రీట్ అవుతుంది. ఇక గత కొన్ని రోజులుగా 'ఓజీ' ట్రైలర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ రాగా, సోమవారం ట్రైలర్ విడుదలైంది. ఓజాస్ గంభీర పాత్రలో పవన్‌కల్యాణ్ వింటేజ్ స్టైల్‌లో అదరగొట్టాడు. భారీ యాక్షన్ ఘట్టాలు, గ్రిప్పింగ్ డ్రామా కలబోతగా ట్రైలర్ ఆకట్టుకుంది. అజ్ఞాతవాసం అనంతరం ముంబయి మాఫియాలో ప్రత్యర్థులను ఖతం చేయడానికి నగరానికి తిరిగొస్తాడు ఓజాస్ గంభీర. 'బాంబే వస్తున్నా..తలలు జాగ్రత్త' అంటూ ఓజాస్ గంభీర ఇచ్చిన వార్నింగ్ ట్రైలర్‌కి హైలైట్‌గా నిలిచింది.

# షూటింగ్‌లో నాలుగు సార్లు ప్రమాదం జరిగింది


ప్రముఖ కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి తెరకెక్కించిన 'కాంతార చాప్టర్ 1' సినిమా రిలీజ్‌కు ముందే భారీ అంచనాలు క్రియేట్ చేస్తోంది. సెప్టెంబర్ 22న విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో చిత్రబృందం మీడియాతో మాట్లాడింది. ఇందులో రిషబ్ శెట్టి వివిధ అంశాలపై స్పందించగా, ఒక వివాదాస్పద పోస్టర్ చర్చకు తెరలేపింది. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోన్న ఓ పోస్టర్‌లో, "కాంతార సినిమాను చూడటానికి వచ్చే వారు మాంసాహారం తినకూడదు, మద్యం సేవించకూడదు, పొగ తాగకూడదు" అనే వివాదాస్పద వ్యాఖ్యలు ప్రచారం కావడంతో దానికి సంబంధించి రిషబ్ శెట్టిని విలేకరులు ప్రశ్నించారు. అది పూర్తిగా నకిలీ పోస్టర్. మా ప్రొడక్షన్ హౌస్‌కు దానికి ఎటువంటి సంబంధం లేదు. ఎవరో కావాలనే నకిలీగా తయారుచేసిన పోస్టర్ అది. మా దృష్టికి వచ్చిన వెంటనే వారు తొలగించి క్షమాపణలు చెప్పారు అని వివరించారు. ఈ విషయాన్ని కొంత మంది తప్పుడు దిశగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారని చెప్పిన రిషబ్ శెట్టి, "ప్రతి ఒక్కరికి



వారి ఆహార అలవాట్లు, జీవనశైలి ఉంటాయి. వాటిని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. సినిమా ఓ ట్రెండ్‌గా మారినప్పు డు, కొందరు తమ స్వంత ఆలోచనలతో వాటిని వక్రీకరించే ప్రయత్నం చేస్తారు. సోషల్ మీడియాలో వైరలవ్వాలన్నదే వారి ఉద్దేశం అన్నారు. సినిమా ప్రారంభంలో చాలా మంది కొన్ని ప్రతిజ్ఞలు చేశారని పోస్టర్స్ బయటకు వచ్చాయి. అందులో టీమ్ అంతా మద్యం, ధూమపానానికి దూరంగా ఉండనున్నట్టు రాసి ఉంది. వాటిపై కూడా రిషబ్ శెట్టి క్లారిటీ ఇస్తూ ఫేక్ అని కొట్టి పడేశారు. ఇక షూటింగ్ సమయంలో తాను నాలుగు సార్లు ప్రమాదం బారిన పడ్డట్టు చెప్పుకొచ్చారు. ఆ సమయంలో తాను చనిపోయేవాడినని, ఆ దేవుడే నన్ను కాపాడాడు. ఆయన వల్లే ఈ సినిమా షూటింగ్ సక్సెస్ ఫుల్‌గా ముగిసింది అని రిషబ్ శెట్టి స్పష్టం చేశారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో కొన్ని శాంపిల్స్ మాత్రమే చూపించి అసలైన స్టఫ్ దాచిపెట్టరేమో అనే అనుమానం కొందరిలో కలుగుతుంది.

# హౌస్‌లోకి వైల్డ్ కార్డు ఎంట్రీలు

బిగ్ బాస్ సీజన్ 9 మంచి రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే రెండు వారలు పూర్తి చేసుకుంది. మొదటి వారం హౌస్ నుంచి శ్రష్టి వర్మ ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేసింది. అలాగే రెండో వారంలో మర్యాద మనీష్ ఎలిమినేట్ అయ్యి హౌస్ నుంచి బయటకు వచ్చేశాడు. సెకండ్ వీక్ లో ఊహించని విధంగా మనీష్ అవుట్ అయ్యాడు. బిగ్ బాస్ సీజన్ 9లో గొడవలు, అల్లర్లు, ఎమోషన్స్ సాగుతున్నాయి. హౌస్ లో ఉన్న 15మందిలో ఇద్దరు హౌస్ నుంచి బయటకు వచ్చేశారు. నిన్నటి ఎపిసోడ్ లో కింగ్ నాగార్జున ఓనర్లను , టెనెంట్స్ ను స్వైప్ చేశారు. సెలబ్రెటీలు ఇప్పుడు ఓనర్స్ గా మార్చేశారు నాగార్జున. ఇక ఈ వారం నామినేషన్స్ కూడా మొదలయ్యాయి. చేసింది ఒకే ఒక్క సినిమా.. అందాలతో గత్తరలేపింది.. దెబ్బకు కనించకుండాపోయిందిమూడో వారంలో హరీష్, కళ్యాణ్, రాము, ఫ్లోరా, రీతూ వర్మ, ప్రియా, శ్రీజా నామినేషన్స్ లో ఉన్నారని తెలుస్తుంది. అలాగే సెకండ్ వీక్ కెప్టెన్ గా మారిన డిమాన్ పవన్ కు స్పెషల్ పవర్ ఇచ్చాడు బిగ్ బాస్. నామినేషన్స్ లో ఉన్నవారిలో ఒకరిని సేవ్ చెయ్యొచ్చు అని చెప్పాడు. దాంతో పవన్ రీతూని సేవ్ చేస్తాడనుకుంటే..ఊహించని విధంగా శ్రీజాను సేవ్ చేశాడు. దాంతో ఈసారి నామినేషన్స్ లో హరీష్, కళ్యాణ్, రాము, ఫ్లోరా, రీతూ వర్మ, ప్రియా నామినేషన్స్ లో ఉన్నారని తెలుస్తుంది. ఇదిలా ఉంటే త్వరలోనే బిగ్ బాస్ హౌస్ లోకి వైల్డ్ కార్డు ఎంట్రీలు ఉండనున్నాయని తెలుస్తుంది. ఇదేందయ్యా..! అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా..!! మరీ ఇంత అందంగా ఎలా మారిపోయింది ఈ అమ్మడుత్వరలోనే వైల్డ్



కార్డు ఎంట్రీ ఉండనుందని తెలుస్తుంది. ఈ వైల్డ్ కార్ట్ ఎంట్రీలో ఒక కామనర్ తోపాటు నలుగురు సెలబ్రెటీలు రానున్నారని తెలుస్తుంది. ఈమేరకు ఓ ఈవెంట్ ను కూడా నిర్వహించనున్నారనే తెలుస్తుంది. 2.0 ఈవెంట్ పేరుతో ఐదో వారంలో ఈ వైల్డ్ కార్డు ఎంట్రీలు ఉంటాయని తెలుస్తుంది. అలేఖ్య చిట్టి పికిల్స్ రమ్య, సింగర్ శ్రీ తేజ, దివ్వెల మాధురి, జ్యోతి రాయ్ హౌస్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారని తెలుస్తుంది. కామనర్ గా నాగ ప్రశాంత్ హౌస్ లోకి ఎంట్రీ ఇస్తున్నాడని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీరానుంది.

# గ్లామర్ షోతో సోషల్ మీడియా హీట్ ఎక్కిస్తున్న తమన్నా

గ్లామర్ షో చేయడం మొదలుపెడితే నాకంటే బాగా ఎవరూ చేయలేరు అంటున్నారు తమన్నా. ఈ బ్యూటీ పెంచేస్తున్న హీట్‌కు థర్మామీటర్లు సైతం పేలిపోతున్నాయి. ఈమె గ్లామర్ షోతో సోషల్ మీడియా హీట్ ఎక్కిపోతుంది. ఇంతకంటే డోస్ పెంచదు అన్న ప్రతీసారి.. దానికి మించి పెంచేస్తూ వేడి రాజేస్తున్నారు మిల్కీ బ్యూటీ. తాజాగా మరోసారి ఇదే చేసారీమే. చూస్తున్నారుగా.. తమన్నా లేటెస్ట్ వీడియో సాంగ్..! ఈ ఒక్క పాటతో యూ ట్యూబ్ మాత్రమే కాదు.. సోషల్ మీడియా కూడా తగలబడిపోతుంది. ఈమె గ్లామర్ షో చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. చూస్తున్నారుగా.. తమన్నా లేటెస్ట్ వీడియో సాంగ్..! ఈ ఒక్క పాటతో యూ ట్యూబ్ మాత్రమే కాదు.. సోషల్ మీడియా కూడా తగలబడిపోతుంది. ఈమె గ్లామర్ షో చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో వచ్చిన ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ కోసం నెక్ట్స్ లెవల్ గ్లామర్ షో చేసారు మిల్కీ బ్యూటీ. తమన్నా గ్లామర్ షో చేయడం ఇదేం కొత్త కాదు.. కానీ ఇంతగా రెచ్చిపోవడం మాత్రం ఇదే తొలిసారి. షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో వచ్చిన ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ కోసం నెక్ట్స్ లెవల్ గ్లామర్ షో చేసారు మిల్కీ బ్యూటీ. తమన్నా గ్లామర్ షో చేయడం ఇదేం కొత్త కాదు.. కానీ ఇంతగా రెచ్చిపోవడం మాత్రం ఇదే తొలిసారి. బాలీవుడ్‌లో రోజురోజుకీ పెరుగుతున్న పోటీ తట్టుకోవాలంటే.. ఈ మాత్రం షో తప్పదంటున్నారు మిల్కీ బ్యూటీ. గఫూర్ సాంగ్ మాత్రమే కాదు.. ఈ మధ్య బాలీవుడ్‌లో ఏ సాంగ్ చేసినా కూడా పీక్స్‌లో రెచ్చిపోతున్నారు తమన్నా. బాలీవుడ్‌లో రోజురోజుకీ్న పోటీ తట్టుకోవాలంటే.. ఈ మాత్రం షో తప్పదంటున్నారు మిల్కీ బ్యూటీ. గఫూర్ సాంగ్ మాత్రమే కాదు.. ఈ మధ్య బాలీవుడ్‌లో ఏ సాంగ్ చేసినా కూడా పీక్స్‌లో రెచ్చిపోతున్నారు తమన్నా. పైగా తమన్నా స్పెషల్ సాంగ్ చేస్తే తమ సినిమా హిట్ అని భావిస్తున్నారు మేకర్స్. ఇదే వెబ్ సిరీస్‌ల వరకు వచ్చింది కూడా..! కెరీర్ మొదట్నుంచీ గ్లామర్ షో చేసినా హద్దుల్లో ఉన్న తమన్నా. పైగా తమన్నా స్పెషల్ సాంగ్ చేస్తే తమ సినిమా హిట్ అని భావిస్తున్నారు మేకర్స్. ఇదే వెబ్ సిరీస్‌ల వరకు వచ్చింది కూడా..! కెరీర్ మొదట్నుంచీ గ్లామర్ షో చేసినా హద్దుల్లో ఉన్న తమన్నా. ఈ మధ్య ఇంటిమేట్ సీన్స్‌కు కూడా ఓకే అనేస్తున్నారు. ఇప్పుడున్న పోటీలో ఉనికి చాటుకోవడం కోసం సిద్ధంగా ఉండాల్సిందే అంటున్నారు ఈ బ్యూటీ. ఈ ఇంటిమేట్ సీన్స్‌కు కూడా ఓకే అనేస్తున్నారు. ఇప్పుడున్న పోటీలో ఉనికి చాటుకోవడం కోసం సిద్ధంగా ఉండాల్సిందే అంటున్నారు ఈ బ్యూటీ.



# మెగా ఫ్యామిలీ విషయంలో తొలిసారి పాజిటివ్‌గా స్పందించిన ఆర్జీవి.

వివాదాస్పద వ్యాఖ్యలతో తరచూ వార్తల్లో నిలిచే దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) మరోసారి తనదైన శైలిలో వ్యాఖ్యలు చేసి హాట్ టాపిక్‌గా నిలిచాడు. తాజాగా ఆర్జీవి.. మెగా ఫ్యామిలీకి ఓ అద్భుతమైన సలహా ఇస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు. మెగాస్టార్ చిరంజీవి సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 47 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఓ ఎమోషనల్ నోట్‌తో అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు."22 సెప్టెంబర్ 1978న 'ప్రాణం ఖరీదు'తో నటుడిగా మీ ముందుకొచ్చాను. ఈ 47 ఏళ్ల ప్రయాణంలో మీరు చూపిన ప్రేమకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను" అంటూ పేర్కొన్నారు. అన్నయ్య ట్వీట్‌పై స్పందించిన పవన్ కళ్యాణ్.. "పుట్టుకతోనే మా పెద్దన్నయ్య ఓ ఫైటర్. రిటైర్మెంట్ అనేది ఆయన జీవితంలో లేదు. ఇతరులకు అండగా నిలిచే గుణం ఆయనది" అంటూ రిప్లై ఇచ్చారు. దీనికి స్పందించిన చిరంజీవి.."ధన్యవాదాలు తమ్ముడూ%ూ%నీ మాటలు నా మనసుకు తాకాయి. 'ఓజీ' ట్రైలర్ అద్భుతంగా ఉంది. సినిమా ఘన విజయం సాధించాలి" అంటూ ఆశీర్వదించారు. ఈ భావోద్వేగ ట్వీట్ల మధ్య రంగంలోకి దిగిన ఆర్జీవీ, తనదైన స్టైల్లో స్పందించాడు. చిరు, పవన్ కలిసి సినిమా చేస్తే ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లందరికీ అది ఒక మెగా పవర్ ఫేవర్ అవుతుందని.. అది ఈ శతాబ్దానికి మెగా పవర్ ఫిలిం తప్పక



అవుతుందని తెలియజేశాడు. అప్పట్లో పవన్ కళ్యాణ్ మీద ఎప్పుడు నెగెటివ్ కామెంట్స్ చేసిన ఆర్జీవి ఇప్పుడు పవర్ స్టార్‌ను ఉద్దేశించి చేసిన ఆకర్షించింది. అయితే వర్మను అంత ఈజీగా నమ్మలేం. ఆయన ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాడంటూ చాలామంది కౌంటర్లు వేస్తున్నారు. ఇక ఆర్జీవి ఈ మధ్య సినిమాల కన్నా కాంట్రవర్సీస్‌తోనే హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు. ఆయన ఏ సినిమా తీసిన కూడా అస్సలు విజయం సాధించలేకపోతుంది. దీంతో ప్రజలలో అటెన్షన్ కోసం అప్పుడప్పుడు ఇలాంటి ట్వీట్స్ చేస్తూ ఉంటాడు.

# ప్రాజెక్టు ఓకే అయ్యిందన్న ఆనందంలో ఉండగానే.

నలభై షార్ట్ ఫిల్మ్స్ చేశాక.. ఫీచర్ ఫిల్మ్ డైరెక్ట్ చేసే అవకాశం దక్కించుకున్నారు సుజీత్. తన తొలి చిత్రం 'రన్ రాజా రన్'తో సూపర్‌హిట్ అందుకున్నారు. తదుపరి రెండో చిత్రానికే ప్రభాస్‌తో సాహో చిత్రం అవకాశం వచ్చింది. ఇక మూడో సినిమాకు పవన్‌కల్యాణ్‌నే డైరెక్ట్ చేసే అవకాశం అందుకున్నారు. వీరిద్దరి కలయికలో వస్తోన్న చిత్రం 'ఓజీ'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఓజీ ఫీవర్ నడుస్తోంది. సోషల్ మీడియా మొత్తం పవన్ కల్యాణ్‌బీ ఓజీ, సుజీత్, తమన్ సంగీతం గురించే హల్‌చల్ చేస్తోంది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు సుజీత్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఎదురైన చేదు అనుభవం గురించి సుజీత్ చెప్పుకొచ్చారు. బాధ, కోపం, కసి అన్నీ..'సినిమాల మీద ఇంట్రెస్ట్‌తో ఇండస్ట్రీలోకి వచ్చా. అవకాశాల కోసం బాగా తిరుగుతున్న సమయంలో ఓ మంచి ప్రేమ కథ రాసుకున్నా. తొలి చిత్రం ఇదైతే బాగా ఉంటుందని భావించా. 'రన్ రాజా రన్' కంటే ముందు నిర్మాతలకు వినిపించా. వాళ్లకు ఫస్ట్ హాఫ్ నచ్చింది. సెకండాఫ్ కోసం దాదాపు 5 నెలలు రాత్రింబవళ్లూ ఆలోచించి మంచి వెర్షన్ రాశా. ప్రొడక్షన్ ఆఫీసుకు వెళ్లి సెకండాఫ్ వినిపించా. వాళ్లు సూపర్ అన్నారు. ఇక ప్రాజెక్టు ఓకే అయ్యిందన్న ఆనందంతో బైక్‌పై బయలుదేరా. దార్లో ఉండగా ఫోన్ వచ్చింది. బండి పక్కన పెట్టి ఫోన్ తీ?శా. 'చూడమ్మా ఈ కథకు బడ్జెట్ ఎక్కువయ్యేట్లు ఉంది.. వేరే కథ ఉంటే చెప్పు' అన్నారు. ఒక్కసారిగా నీరసం నీరసం వచ్చేసింది. అప్పుడే వర్షం మొదలైంది. అక్కడే రోడ్డు పక్కన కూర్చొని మూడు గంటల పాటు ఏడ్చాను. వెన్నెల కిషోర్‌కు ఫోన్ చేశా. అతను కాస్త ధైర్యం ఇచ్చాడు. 'నువ్వు షార్ట్ ఫిల్మ్ గంటలో రాయగలవు.. సినిమా ఒక రోజులో రాయలేవా?' అని నన్ను చాలా ఎంకరేజ్




చేశాడు. ఆ ఉత్సాహంలో జోరుగా అక్కడి నుంచి లేచి బయలు దేరదామని బండి స్టార్ట్ చేశా. పెట్రోల్ అయిపోయి స్టార్ట్ కాలేదు. చేతిలో చిల్లిగవ్వ లేదు. జోరున వాన. ఏం చేయాలో తెలియలేదు. జూబ్లీహిల్స్ నుంచి ముషీరాబాద్ వరకూ బండిని నెట్టుకుంటూ వచ్చాను. ఆ ప్రయాణంలో ఎన్నో ఆలోచనలు... బాధ, కోపం, కసి అన్నీ రకాల ఫీలింగ్స్ వచ్చాయి. అదే ఆలోచనలతో ఇంటికి వచ్చి తల తుడుచుకున్నా. అంతే 'రన్ రాజా రన్' కథ ఐడియా వచ్చింది. వెంటనే ప్రొడక్షన్ వాళ్లకు ఫోన్ చేసి 'సంవత్సరం నుంచి ఓ కథ రాస్తున్నా... చెప్పమంటారా?' అని అడిగా. రేపు ఆఫీసుకు రా అన్నారు. నాకు కొంచెం ఇంట్లో ఇబ్బంది ఉంది మూడు రోజుల్లో వస్తానని చెప్పి... 'రన్ రాజా రాన్' కథ మొత్తం రాసి తీసుకెళ్లా. ఒక్క డైలాగ్ కూడా మార్చకుండా... ఓకే చేశారు. ఒక ఓటమి వచ్చిందని బాధ ... మరో ప్రయత్నం మనల్ని విజయతీరాలకు చేరుస్తుంది" అని సుజీత్ అన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com